18వ వసంతంలోకి...
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
## ఎన్టీఆర్ - కృష్ణా
సోమవారం 30 డిసెంబర్ 2024 పేజీలు 8



# అధికారులైతే... నాకేంటి...?

మిగతా 2లో

- దుర్గమ్మ చెంతే దోపిడీ
- పార్కింగ్ పేరుతో అడ్డగోలుగా వసూళ్లు
- పదే పదే వీఎంసీ ఆపమంటున్న బరితెగిస్తున్న కాంట్రాక్టర్
- భక్తులను నిలువ దోపిడీ చేస్తున్న పట్టించుకోరా
- ఒక్కో కార్ పార్కింగ్ వంద రూపాయలా?
- కాంట్రాక్టర్ పై వీఎంసీకి ఎందుకంత ప్రేమ
- ట్రాఫిక్ పోలీసులకి కాంట్రాక్టర్ మస్కా?
- పుష్కలంగా రాజకీయ నాయకుల అండదండలు ?



**విజయవాడ బ్యూరో, మేజర్ న్యూస్ :** దుర్గమ్మ చెంతే నిలువ దోపిడీకి గురవుతున్నారు భక్తులు. పార్కింగ్ పేరుతో కాంట్రాక్టర్ అడ్డగోలుగా వసూలు చేస్తున్న వీఎంసీ పట్టించుకోదా...ఇంతకీ కాంట్రాక్టర్ కు స్థలం ఎక్కడ కేటాయించారు. ఆ కాంట్రాక్టర్ ఎక్కడ వసూలు చేస్తున్నాడు. కార్ కి వంద చొప్పున వసూలు చేస్తుంటే కూడా కనిపించదా.. వీఎంసీ ఎస్టేట్ విభాగం మౌనం వెనుక అసలు కారణం రాజకీయ ఒత్తిళ్ళేనా?... వడ్డించేవాడు మనవాడు అయితే ఏ వరుసలో కూర్చుంటే ఏముంది అన్నట్లుగా అధికారులే మన చేతిలో ఉంటే ఎక్కడ వసూలు చేసుకుంటే ఏముంది

## విలువలతో కూడిన వార్తలతో సమాజానికి నేటి దిన పత్రిక సూర్య దిశా నిర్దేశం

నేటి దినపత్రిక సూర్య - 2025 క్యాలెండర్‌ను ఆవిష్కరణలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



వివరాలు 7లో...




## మచిలీపట్నం సమగ్రాభివృద్ధికి ప్రణాళికలు



వివరాలు 5లో





## 31న పదవీ విరమణ చేస్తున్న డాక్టర్ నజీర్ హుస్సేన్‌కి ఘన సత్కారం

**విజయవాడ మేజర్ న్యూస్ :**సిఎంఎస్, సీనియర్ కన్సల్టెంట్ ఆప్తల్మాలజిస్ట్ డాక్టర్ నజీర్ హుస్సేన్ ఈనెల 31 న పదవీ విరమణ చేస్తున్న సందర్భంగా పెన్షనర్స్ అసోసియేషన్ ఆఫ్ రైల్వేస్ వాగెన్ వర్క్ షాప్ గుంటుపల్లి వారు సత్కరించారు. ఈ కార్యక్రమంలో వక్తలు మాట్లాడుతూ డాక్టర్ నజీర్ హుస్సేన్ చాలామంది విశ్రాంత ఉద్యోగులకు కంటి శుక్లాల ఆపరేషన్ విజయవంతంగా చేశారని, అలాగే కోవిడ్ సమయంలో కూడా సిఎంఎస్ గా విధులు నిర్వహిస్తూ విజయవాడ రైల్వే హాస్పిటల్ లో చాలామందికి ఉత్తమ వైద్యాన్ని అందించి ప్రాణదాత అయ్యారని తెలియజేశారు. బయట ప్రైవేటు ఆసుపత్రులలో లక్షల రూపాయలు ఇచ్చి వైద్యం చేయించుకున్న చాలామంది ప్రాణాలు కోల్పోయారని, రైల్వే ఆస్పత్రిలో రైల్వే కార్మికులకు వారి కుటుంబ సభ్యులకు ఆయన అందించిన వైద్య సదుపాయాలు చిరకాలం గుర్తు ఉంటాయని తెలియజేయడానికి ఉందని గర్వంగా చెప్పారు. డాక్టర్ నజీర్ హుస్సేన్ మాట్లాడుతూ రైల్వే కోవిడ్ సమయంలో ఎంతో మందికి సేవ చేసే అవకాశం లభించిందని, ఆ సమయములో అందరు డాక్టర్లు ఎంతో సహకారం అందించారని తెలియజేశారు. మధ్య రాత్రిలో కూడా ఆక్సిజన్ కలెక్టర్ తో కూడా మాట్లాడి తెప్పించడం జరిగిందని తెలియజేశారు. తన సర్వీసులో కొన్ని వేల కంటి శుక్లాల ఆపరేషన్లు విజయవంతంగా చేయడం ఒక రైల్వే రికార్డు అని తెలియజేశారు. ప్రస్తుత సిఎంఎస్ డాక్టర్ శౌరి బాల మాట్లాడుతూ కోవిడ్ సమయంలో మన విజయవాడ ఆస్పటల్ కు అవార్డు కూడా వచ్చిందని. అందరూ డాక్టర్ల సహకారంతో రైల్వే కుటుంబ సభ్యులకు, విశ్రాంత ఉద్యోగులకు మంచి వైద్యం అందించ గలుగుతున్నామని తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో రైల్వే ఆసుపత్రి డాక్టర్లతో సహా విశ్రాంత ఉద్యోగులు పాల్గొన్నారు. పెన్షనర్స్ అసోసియేషన్ కార్యదర్శి షేక్ చాంద్ భాషాతో పాటు చైర్మన్ వీరస్వామి ట్రెజరర్ శ్యాంబాబు ఇతర ఆఫీస్, సభ్యులు పాల్గొన్నారు.

## జిల్లా ప్రధాన న్యాయమూర్తి ని మర్యాదపూర్వకంగా కలిసిన బార్ అధ్యక్షులు అన్నెపాగ సుందరరావు

**జగ్గయ్యపేట, డిశంబర్ 29, మేజర్ న్యూస్ :** పట్టణంలో ఆదివారం జిల్లా ప్రధాన న్యాయమూర్తి అరుణ సారిక జగ్గయ్యపేట కోర్టును సందర్శించారు. ఈ సందర్భంగా ఆమెను బార్ అధ్యక్షులు అన్నెపాక సుందరరావు మరి కొందరు న్యాయవాదులు మర్యాద పూర్వకంగా ఆమెను కలిసి పుష్ప గుచ్ఛం అందించడం జరిగింది. ఆమెను ఈ సందర్భంగా సీనియర్ సివిల్ జడ్జి కోర్టు, పెనుగంచిప్రోలు మండల సివిల్ పరిధిని జగ్గయ్యపేట కోర్టు పరిధి లోనికి తీసుకురావాలని కోరుతూ జిల్లా ప్రధాన న్యాయమూర్తి అరుణ సారిక కు విజ్ఞప్తి చేయడం జరిగింది అని జగ్గయ్యపేట బార్ అసోసియేషన్ అధ్యక్షులు అన్నెపాగ సుందరరావు తెలిపారు. వారు సానుకూలంగా స్పందించడం జరిగిందని అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ సెక్రెటరీ దోమల సంతోష్,సీనియర్ న్యాయవాది వి.మధు, కోశాధికారి మెట్టెల ఆంజనేయులు, మాజీ బార్ ప్రెసిడెంట్ బి.వెంకటరామయ్య పాల్గొన్నారు.

# అధికారులైతే నాకేంటి..?






(మొదటిపేజీ తరువాయి)

అన్నట్లుగా తయారైంది విజయవాడ లో పార్కింగ్ వ్యవస్థ. సాధారణంగా పార్కింగ్ ప్రదేశాలు మొత్తం వీఎంసీ ఎస్టేట్ విభాగం పరిధిలో ఉంటుంది. టెండర్ విధానం ద్వారా పార్కింగ్ కేటాయిస్తారు. అయితే ఎక్కడ వసూలు చేయాలి ఎంత వసూలు చేయాలి అనేది స్పష్టంగా చెబుతారు. కాని ఇక్కడే సదరు కాంట్రాక్టర్ కు అన్ని విషయాలు వెల్లడించినా అధికారుల మాటలను మాత్రం పరిగణలోకి తీసుకోరన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.

ఉదాహరణకు కెనాల్‌రోడ్డులో పార్కింగ్ ను ఓ కాంట్రాక్టర్ దక్కించుకున్నాడు. ఇతను కెనాల్ రోడ్డు లో పార్కింగ్ చేసిన వాటికి మాత్రమే టోకెన్ కొట్టాల్సి ఉంటుంది. అయితే తాజాగా ఇతను కన్ను కెనాల్ రోడ్డు ఆనుకొనే ఉన్న పక్క ప్రదేశంపై పడింది. ఇంకేముంది అది కూడా నాదే నంటూ ఆ స్థలాన్ని వీఎంసీతో పాటు పోలీసులను మచ్చిక చేసుకొని రాజకియ నాయకుల అండదండలతో ఆక్రమించేశాడు. ఇంకేముంది దుర్గమ్మ దర్శనానికి వచ్చే భక్తులకు ఘాట్ రోడ్డు కొండ పైన పార్కింగ్ లేకపోవడం కెనాల్ రోడ్డులో అభివృద్ధి పనులు జరుగుతుండడంతో ఈ ప్రదేశంలోనే పార్కింగ్ చేయాల్సిన దుస్థితి.

అయితే అమ్మవారి దర్శనార్థం ఘాట్ రోడ్డు కొండపైకి కార్ లో వెళితే 50 రూపాయలు మాత్రమే.. కాని కనకదుర్గా నగర్ ఎదురుగా ఉన్న ఆక్రమణ స్థలంలో సదరు కాంట్రాక్టర్ ఒక్కో కార్ కి వంద రూపాయలు వసూలు చేస్తున్నాడు. ఇక్కడ వంద రూపాయల చొప్పున వసూలు చేస్తున్న వీఎంసీ అధికారులు పట్టించుకోకపోవడం కొసమెరుపు. అధికారుల ద్రుష్టికి పార్కింగ్ దోపిడీని తీసుకెళ్లిన స్పందించకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది..

మరోవైపు పార్కింగ్ కు వీఎంసీ ఈ ప్రదేశంను కేటాయించనప్పటికీ పోలీసులు ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. మరీ ముఖ్యంగా ఇక్కడ కార్ల పార్కింగ్ కు స్థలం లేకపోయినా దగ్గరుండి సదరు కాంట్రాక్టర్ కు పోలీసులు సపోర్ట్ చేపించడం వెనుక ఆంతర్యం ఏంటో అర్థం కావడం లేదన్న చర్చ జరుగుతోంది. ఏదిఏమైనప్పటికీ వీఎంసీ కనకదుర్గా నగర్ ఎదురుగా ఉన్న ప్రదేశం ను పార్కింగ్ కు టెండర్ ద్వారా కేటాయించి ఉంటే వీఎంసీకి మరిన్ని లక్షలు ఆదాయం సమకూరేది కదా అనేది ప్రతిఒక్కరి భావన. చూడాలి ఇప్పటికైనా దుర్గమ్మ చెంత జరిగే భక్తుల నిలువ దోపిడీని వీఎంసీ అధికారులు అడ్డుకుంటారా లేక ఎప్పటిలాగే ప్రేక్షకపాత్ర పోషిస్తారా అనేది.

# ముగిసిన పతాక స్వర్ణోత్సవాలు

**మొవ్వ (డిసెంబర్ 29) మేజర్ న్యూస్:** పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం శ్రీ సిద్ధంగాయోగి కూచిపూడికళా పీఠం కూచిపూడి, హెరిటేజ్ ఆర్ట్ సొసైటీ సంయుక్తంగా నిర్వహిస్తున్న కూచిపూడి పతాక స్వర్ణోత్సవాలలో మూడోరోజు ఆదివారం ప్రదర్శించిన ఆహుతులను అలరింపజేశాయి.. ముందుగా 2500 మంది కళాకారులతోఒకేవేదికమీద మహాబృంద నాట్యం ప్రదర్శించారు.వందే వందే వాణి భవాని... (హంసధ్వని రాగం,ఆది తాళం),రాజగోపాలంరాధా లోలం..(పూరీ కళ్యాణి రాగం, ఆదితాళం) అంశాలను ప్రదర్శించారు. అనంతరం వేదవల్లిప్రసాద్ బృందం ఆధ్యాత్మికరామాయణ కీర్తన(.రాగ మాలిక ఆదితాళం)ప్రదర్శించారు. సీతాలక్ష్మి ప్రసాద్ బృందం (కొత్తగూడెం)కృష్ణ జనన శబ్దం (మోహనరాగం, ఆదితాళం.) బుడిబుడి నడకల (మోహనరాగం, ఆదితాళం) లను, కనకదుర్గ బృందం (హైదరాబాద్) తిల్లాన (ధనశ్రీరాగం,ఆదితాళం.) ను, అన్నమయ్య మ్యూజిక్ అండ్ డ్యాన్స్ కాలేజ్ (హైదరాబాద్) బృందంబ్రహ్మాంజలి :(రాగమాలిక, ఆదితాళం.)



దశావతారములు (మోహనరాగం మిశ్రచాపు తాళం ) అంశాలను ప్రదర్శించారు. కరణం శ్రీనివాస్ బృందం (నిజామాబాద్) వినాయక స్తుతి (నాటరాగం ఆదితాళం) వసంతస్వరజతి (వసంతరాగం,ఆదితాళ0.) ను,సరిత నెహ్రూ బృందం కదనకుతూహల తిల్లానా. (కదన కుతూహలరాగం,ఆదితాళం). శివ పంచాక్షరి. అంశాలలో ప్రదర్శించి రక్తి కట్టించారు.

# గ్రామ రెవిన్యూ అధికారులపై ఇతర శాఖాధికారుల పెత్తనం సరికాదు

### ఆంధ్రప్రదేశ్ విలేజ్ రెవెన్యూ ఆఫీసర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు భూపతి రాజు రవీంద్ర రాజు

విజయవాడ : గ్రామ రెవిన్యూ అధికారులపై ఇతర శాఖాధికారుల పెత్తనం చేయడం సరికాదని ఆంధ్రప్రదేశ్ విలేజ్ రెవెన్యూ ఆఫీసర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు భూపతి రాజు రవీంద్ర రాజు అన్నారు. ఆదివారం గాంధీనగర్ ప్రెస్ క్లబ్ లో ఆంధ్రప్రదేశ్ విలేజ్ రెవెన్యూ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో అధ్యక్షులు రవీంద్ర రాజు మాట్లాడాదారు.. రాష్ట్రంలో పనిచేస్తున్న గ్రామ రెవెన్యూ అధికారుల పై తీవ్ర పని ఒత్తిడి కి గురై వివిధ రకాల అనారోగ్య సమస్యల వలన ఈ మధ్య కాలంలో చాలా నుంది వీఆర్వోలు మరణించడం జరిగిందన్నారు. పని ఒత్తిడి తగ్గించి అన్ని పనులు ఒకేసారి చెయ్యమని కుండా ప్రాధాన్యం క్రమంగా పనులు చెప్పాలని అధికారులను ఇప్పటికే కోరడం జరిగిందన్నారు. గ్రామ వార్డు సచివాలయ డైరెక్టర్ బయోమెట్రిక్ ద్వారా జీతాల విధానం చెల్లింపు పై ఇచ్చిన మెమో వెంటనే నిలుపుదల చేసి గ్రేడ్ 1, గ్రేడ్ 2, వీఆర్వోలకు గతంలో చీఫ్ సెక్రటరీ ఇచ్చిన ఏపీఎఫ్ఆర్ఎస్ లో గ్రామ రెవెన్యూ అధికారులు బయోమెట్రిక్ వేసుకునే లాగా ఆదేశాలు ఇవ్వాలని డిమాండ్ చేశామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఖాళీగా ఉన్న సీనియర్ అసిస్టెంట్ పోస్టులు వన్ టైం సెటిల్మెంట్ ద్వారా అర్హులైన విఆర్ఓలతో వెంటనే భర్తీ చేయాలని, గతంలో ఉన్న వీఆర్వోలకు కేటాయించిన 40% రేషియోను 70% కు పెంచుతూ జి.డి.నెం.154 ను అమెండ్మెంట్ చేసి అన్ని అర్హతలు ఉన్న గ్రామ రెవెన్యూ అధికారులతో భర్తీ చేయాలని డిమాండ్ చేశామన్నారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న సుమారు 1200 వీఆర్వో గ్రేడ్- 1 ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని కోరడం జరిగిందన్నారు. గ్రామ వార్డు సచివాలయ వ్యవస్థ నుండి గ్రామ రెవెన్యూ అధికారులను వేరు చేసి ప్రతి గ్రామంలో ఉన్న గ్రామ చావిడీలలో వీఆర్వోలకు కార్యాలయాలను పునరుద్ధరించి, గ్రామ చావిడీలు అన్యాక్రాంతం కాకుండా, గ్రామ చావిడిలోనే వీఆర్వోలు విధులు నిర్వహించేటట్లు, రెవెన్యూ లైన్ డిపార్ట్మెంట్ కు వీఆర్వో లను బదిలీ చేయడం గురించి నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో పని చేస్తున్న సుమారు 15000 మంది గ్రేడ్1, గ్రేడ్ 2, గ్రామ రెవిన్యూ అధికారులకు కామన్ డీ డీ ఓ గా తహసిల్దార్ ఉండేలా వెంటనే నిర్ణయం తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాడు. వీఆర్ఒ మౌలిక సదుపాయాలు కల్పించాలని, వీఆర్వోలు గ్రామ స్థాయిలో ఖర్చు పెడుతున్న బిల్లులుకు విదులు విడుదల చేయాలని డిమాండ్ చేశామన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి సీపీఎస్ పై ఎన్నికల హామీలో భాగంగా ఒక సంవత్సరం లోపు సీపీఎస్ పై శాశ్విత పరిష్కారం చూపుతామని ఇచ్చిన హామీపై వెంటనే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకు వెళ్లి సిపిఎస్ ఉద్యోగుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశామన్నారు. రీ సర్వే పై ఐవీఆర్ఎస్ సర్వే తో రైతులతో అభిప్రాయాలు సేకరించి రీసర్వే పై నిర్ణయం తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రీ సర్వే జరిగిన 6,600 గ్రామ సభలలో వచ్చిన ఫిర్యాదులు పరిష్కరించకుండా మరలా ఇప్పుడు మిగిలిన 10,600 గ్రామాల్లో రీ సర్వే చేయాలని షెడ్యూల్ ఇవ్వడం జరిగింది. దీనిపై పునర్ ఆలోచించాలని కోరడం జరిగింది. జీవో నెం. 154 ద్వారా ఇప్పటికి సీనియర్ అసిస్టెంట్ లుగా ప్రమోషన్లు పొంది ఎగ్జామ్స్ పాస్ కానీ వారికి ప్రభుత్వం ఎగ్జామ్స్



నిర్వహించినందున వారికి ఎగ్జామ్స్ పాస్ కావడానికి రెండు సంవత్సరాలు అవకాశం.. ఇవ్వాలని కోరడం జరిగింది. 2021 సంవత్సరం నుండి బిఎల్టిలకు రావలసిన గౌరవ వేతనం కూటమి ప్రభుత్వం విడుదల చేయడం పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి, ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ కి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వారికి కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులకు రావలసిన బాకీలు దశలవారీగా విడుదల చేయాలని ఐఆర్ ప్రకటించి వెంటనే పీఆర్సీ కమిషన్ వేయాలని పెండింగ్ డీఎలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న వీఆర్ఏ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి మిర్యాల లక్ష్మీనారాయణ ఉపాధ్యక్షులు బి మురళీకృష్ణ, ఈసీ మెంబర్లు అప్పలనాయుడు, రాధాకృష్ణ, చైతన్య, అర్జున్ రావు, తదితర సభ్యులు పాల్గొన్నారు.

# జనవరి 7 నుంచి మోదుమూడిలో ధార్మిక కార్యక్రమాలు



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** తిరుమల తిరుపతి దేవస్థానం హిందూ ధర్మ ప్రచార పరిషత్ కృష్ణాజిల్లా శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్మిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ధర్మాచార్యులు అన్నపురెడ్డి కృష్ణ తెలిపారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండల పరిధిలోని మోదుమూడి గ్రామంలో జనవరి 7, 8,9,10 తేదీలలో ప్రత్యేక ధార్మిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు మోదుమూడి రామాలయంలో జరిగే కార్యక్రమాలలో భాగంగా 7,8 తేదీలలో మొవ్వ రఘు శేఖర్ ప్రసాద్ చే మహాభారత ఉపన్యాసాలు, అనంతరము మోదుమూడి భక్త బృందం చే భజన కార్యక్రమం జరుగుతుందన్నారు. 9వ తేదీ గురువారం ఉదయం భగవద్గీత ఉపన్యాసం భజన కార్యక్రమాలు జరుగుతాయని, పదవ తారీకు శుక్రవారం సుహాసినిలచే సామూహిక కుమార్చన కార్యక్రమాలు జరుగుతాయన్నారు. ఈ కార్యక్రమానికి కావలసిన పూజా సామాగ్రి తిరుమల తిరుపతి దేవస్థానం వారే అందజేస్తారని ధర్మాచార్యులు తెలిపారు ప్రతిరోజు సీతారాములవారికి ప్రత్యేక పూజలు అర్చనలు నిర్వహించి విశేషంగా అలంకరిస్తారు అన్నారు. కావున భక్తులు నాలుగు రోజులపాటు జరిగే ఈ కార్యక్రమాలను విజయవంతం చేయాలని కృష్ణ కోరారు ఈ సందర్భంగా కార్యక్రమాలకు సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మోపిదేవి మండల ధర్మాచార్యులు గరికిపాటి వీరాంజనేయులు విశ్వహిందూ పరిషత్ జిల్లా కార్యదర్శి లింగం బసవ శంకర్రావు మొవ్వ రఘుశేఖర్ ప్రసాద్ కొండవీటి పూర్ణిమ లతో పాటు పలువురు భక్తులు పాల్గొన్నారు.

# జీ తెలుగు డబుల్ బొనాంజా.. సరిగమప పార్టీకి వేళాయెరా

## డిసెంబర్ 31 రాత్రి 10 గంటలకు, సరికొత్త సీరియల్ చామంతి జనవరి 1న ప్రారంభం ప్రతిరోజు రాత్రి 8:30 గంటలకు !




**అమరావతి, డిసెంబర్ 29, మేజర్ న్యూస్ :** అనునిత్యం వినోదం పంచే కార్యక్రమాలతో తెలుగు ప్రేక్షకులను అలరిస్తున్న జీ తెలుగు మరిన్ని వినోదభరిత కార్యక్రమాలతో 2024 సంవత్సరానికి వీడ్కోలు చెబుతూనే, నూతన సంవత్సరానికి ఘనంగా స్వాగతం పలికేందుకు సిద్ధమైంది. ఇటీవల ఖమ్మంలో ఘనంగా జరిగిన 'సరిగమప పార్టీకి వేళాయెరా' కార్యక్రమాన్ని డిసెంబర్ 31, రాత్రి 10 గంటలకు ప్రసారం చేయనుంది. ఆసక్తికరమైన మలుపులు, అదిరిపోయే ట్విస్టులతో సాగే సీరియల్స్ అందిస్తున్న జీ తెలుగు మరో ఆకట్టుకునే అంశంతో సాగే చామంతి సీరియల్ను నూతన సంవత్సర కానుకగా అందిస్తోంది. 'సరిగమప పార్టీకి వేళాయెరా' డిసెంబర్ 31, సరికొత్త సీరియల్ చామంతి జనవరి 1న(బుధవారం) ప్రతిరోజు రాత్రి 8:30 గంటలకు, మీ జీ తెలుగులో! చలాకీ అమ్మాయి అయిన చామంతి(మేఘనా లోకేష్) తన కుటుంబంతో ఊరిలో జీవిస్తుంది. చామంతి కుటుంబం ఆ ఊరిలో జమీందారీ ఇంట్లో నమ్మకంగా పని చేస్తుంది. చామంతి తండ్రి – రామచంద్రయ్య (ప్రభాకర్), తల్లి మూగ. చామంతి అక్క రోజా వాయుపుత్ర ఎయిర్లైన్స్లో ఎయిర్ హోస్టెస్గా పనిచేస్తుంది. ఇక జమీందారీ కుటుంబ సహాయంతో ఎదిగిన వ్యక్తి వాయుపుత్ర ఎయిర్లైన్స్ ఎండీ హర్షవర్ధన్. అరుణ్, ప్రేమ్ హర్షవర్ధన్ వారసులు. పల్లెటూర్లో ఉండే చామంతి హైదరాబాద్ ఎలా చేరుకుంది? చామంతి, ప్రేమ్ మధ్య ప్రేమ ఎలా చిగురిస్తుంది? రోజా హర్షవర్ధన్ ఇంటికి ఎలా చేరుకుంటుంది? వంటి ఆసక్తికరమైన విషయాలు తెలుసుకోవాలంటే జీ తెలుగులో ప్రసారమయ్యే చామంతి సీరియల్ చూడాల్సిందే. ప్రతిభావంతులైన నటీనటులు, ఆకట్టుకునే కథాంశంతో చామంతి సీరియల్ ప్రేక్షకులను అలరించనుంది. ఇటీవల ఖమ్మం వేదికగా జీ తెలుగు నిర్వహించిన న్యూ ఇయర్ స్పెషల్ ఈవెంట్ సరిగమప పార్టీకి వేళాయెరా కార్యక్రమాన్ని 2024 సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ ప్రసారం చేస్తోంది. యాంకర్ రవి, లాస్య వ్యాఖ్యాతలుగా వ్యవహరించిన ఈ కార్యక్రమంలో సరిగమప గాయనీగాయకులు జీ తెలుగు సీరియల్ నటీనటులతో పోటీపడ్డారు. మేఘసందేశం సీరియల్ నుంచి గగన్ (అభినవ్), భూమి (భూమిక), నిండు నూరేళ్ల సావాసం సీరియల్ నుంచి అమరేంద్ర (రిచర్డ్ జోన్స్), అరుంధతి (పల్లవి గౌడ), భాగమతి(నిసర్గ గౌడ), చిరంజీవి లక్ష్మీ సౌభాగ్యవతి సీరియల్ నుంచి మిత్ర (రఘు), లక్ష్మి (మహి గౌతమి) తదితరులు పాల్గొని అద్భుతమైన ప్రదర్శనలతో ఆకట్టుకున్నారు. ఈ వేదికపై ప్రతిభావంతులైన దివ్యాంగులను ప్రోత్సహించింది జీ తెలుగు. 2024 సంవత్సరానికి ఘనమైన వీడ్కోలు పలుకుతూ అభిమానుల కోలాహలంతో సాగిన ఈ కార్యక్రమాన్ని మీరూ మిస్ కాకుండా చూసేయండి...

# నేషనల్ హైవే ఆధారిటీ నిర్లక్ష్యమే...

## దెబ్బతిన్న గరికపాడు బ్రిడ్జి పనులు పూర్తి కాలేదు

### పనులు పరిశీలించిన వైసీపీ సమన్వయకర్త తన్నీరు

**జగ్గయ్యపేట,డిశంబర్ 29, మేజర్ న్యూస్ :** మండలంలో గరికపాడు వద్ద ఉన్న బ్రిడ్జి ఆగస్టు నెలలో కురిసిన వర్షాలు వరదలు కారణంగా దెబ్బతిన్న ఇంత వరకు పూర్తి కాకపోవడంతో ఆదివారం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి నియోజకవర్గ సమన్వయకర్త తన్నీరు నాగేశ్వరరావు పరిశీలించారు. నేషనల్ హైవే ఆధారిటీ నిర్లక్ష్యం ఒకటైతే అధికారుల జాప్యం వల్ల ప్రయాణికులకు ఇబ్బందులు పలుమార్లు ప్రమాదాలు జరుగుతున్నాయి. బ్రిడ్జి పనులు త్వరితగతిన పూర్తి చేయాలి. నెలలు గడుస్తున్న పెద్ద పెద్ద పోలవరం ప్రాజెక్టులాగా నత్తనడకన పనులు జరుగుతున్నాయి. టోల్ గేట్ వాళ్లు టోల్ రూపంలో వాహనదారులు దగ్గర డబ్బులు వసూలు చేస్తున్నారే తప్ప బ్రిడ్జి పనులు త్వరగా పూర్తి చేయడంలో వెనకబడి ఉన్నారు. కొన్ని రోజుల్లో నాణ్యత కూడిన మట్టి, సిమెంట్ తో బ్రిడ్జిని పనులు పూర్తి చేసి అమల్లోకి తీసుకురావాలని లేని పక్షంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రజల పక్షాన ధర్నా చేస్తామని అన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెలంగాణ ఆంధ్ర మధ్య ఉన్న పాలేరు బ్రిడ్జి ఆగస్టు నెలలో వచ్చి నటువంటి వరదలు కారణంగా బ్రిడ్జి ఒకవైపు దెబ్బతిన్నది, ఈ బ్రిడ్జి పనులు నెలలు గడుస్తున్నా కానీ నత్తనడకన పనులు పూర్తి కావట్లేదు, ప్రయాణికులు వన్ వే ద్వారా రావడం వల్ల రాకపోకలకు ఇబ్బంది పడుతున్నారు, పలుమారు



ప్రమాదాలు జరుగుతున్నాయి. ఏదైతే రోడ్డుకు సంబంధించిన అధికారులు వెంటనే స్పందించి బ్రిడ్జి పనులు నాణ్యత వెంటనే పూర్తి చేయాలని లేని పక్షంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నాకి నిలబడి ప్రజల పక్షాన నిలబడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు వట్టెం మనోహర్, విజయవాడ కనకదుర్గమ్మ అమ్మవారి దేవస్థాన డైరెక్టర్ నంబూరు రవి, ఎస్సీ సెల్ నాయకులు కన్నమల శామ్యూల్, ఎస్టి సెల్ నాయకులు బద్దు నాయక్, మాజీ డైరెక్టర్ నరసింహారెడ్డి, మన్నెప్పారావు, వినోద్ కుమార్, గోగుల వెంకయ్య, తదితరులు పాల్గొన్నారు.

## 2025లో రియల్ ఎస్టేట్ రంగంలో 25% వృద్ధి అవకాశాలు

**విజయవాడ మేజర్ న్యూస్ :** కొత్త ఏడాదిలో భారతీయ రియల్ ఎస్టేట్ భవిష్యత్తు మరింత ఆశాజనకంగా కనిపిస్తుందని అపర్ణ కన్స్ట్రక్షన్స్ డైరెక్టర్ రాకేష్ రెడ్డి అన్నారు. "రియల్ ఎస్టేట్ పరిశ్రమ పరిమాణం 2030 నాటికి ఒక ట్రిలియన్ డాలర్లకు చేరుకోవచ్చని నివేదికలు సూచిస్తున్నాయి. 2025 లో మాత్రమే, ఈ రంగం 25 శాతం వృద్ధి చెందుతుందని అంచనా. బలమైన వినియోగదారుల డిమాండ్, అనుకూలమైన ప్రభుత్వ విధానాలకు ఇది తోడ్పడుతుంది. డెవలపర్లు శక్తి-సమర్థవంతమైన డిజైన్లు, పునరుత్పాదక శక్తితో నడిచే గృహాలకు ప్రాధాన్యత ఇవ్వడంతో, పర్యావరణ అనుకూలత ఈ వృద్ధికి కేంద్రంగా మారింది. స్మార్ట్ హోమ్ టెక్నాలజీలు, ఆటోమేషన్, అధునాతన సేఫ్టీ ఫీచర్లు టెక్-అవగాహన ఉన్న తరం అవసరాలను తీర్చడం ద్వారా రెసిడెన్షియల్ లివింగ్ను మరింత విప్లవాత్మకంగా మారుస్తాయి. డిజిటల్ ప్లాట్ఫారమ్ల ద్వారా మెరుగుపరచబడిన పారదర్శకత, పటిష్టమైన నిబంధనలు ఎక్కువ కొనుగోలుదారుల విశ్వాసాన్ని పెంపొందిస్తాయి. సురక్షితమైన పెట్టుబడి వాతావరణాన్ని నిర్ధారిస్తాయి. ఈ ధోరణులు భారతీయ రియల్ ఎస్టేట్ యొక్క పరివర్తన దశను నొక్కిచెబుతున్నాయి. దేశ ఆర్థికాభివృద్ధికి కీలక భాగస్వామిగా నిలుపుతున్నాయి" అని రాకేష్ రెడ్డి పేర్కొన్నారు.

## ప్రతి సమస్యను పరిష్కరించే దిశగా ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక



**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** ప్రజల సమస్యలను తెలుసుకొని వాటిని వెంటనే పరిష్కరించే దిశగా ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికను ఈ సోమవారం కూడా విజయవాడ నగరపాలక సంస్థ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయంతో పాటు జోనల్ కార్యాలయంలో కూడా నిర్వహిస్తున్నట్లు విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఒక ప్రకటనలో తెలిపారు. విజయవాడ నగరపాలక సంస్థ కు సంబంధించిన సమస్యలన్నీ ప్రజలు తమ దగ్గరలోని కార్యాలయంలో సంప్రదించవచ్చని ఉదయం 10:00 నుండి మధ్యాహ్నం 1:00 వరకు ఫిర్యాదులను స్వీకరిస్తారని అధికారులందరూ జోనల్ కార్యాలయలలో తో పాటు ప్రధాన కార్యాలయంలో కూడా అందుబాటులో ఉంటారని, కావున ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

## ఐఆర్ 35% ప్రకటించాలి..

### స్వర్ణాంధ్ర టీచర్స్ అసోసియేషన్

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** కొత్త ప్రభుత్వం మీద నమ్మకంతో గత ఏడు నెలల నుండి ఉద్యోగ,ఉపాధ్యాయులు ఎంతో ఆశతో కొత్త పిఆర్సి కమిషన్ వేస్తారని,ఐ ఆర్ ప్రకటిస్తారని ఎదురు చూస్తున్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం ఉద్యోగ ఉపాధ్యాయ సమస్యలపై వెంటనే దృష్టి సారించాలని కోరుతున్నాము. కొత్తగా పిఆర్సి కమిషన్ ఏర్పాటు చేసి ఐఆర్ 35% ప్రకటించాలని, నూతన సంవత్సరం,సంక్రాంతి పండుగ సందర్భంగా డిఏరియర్స్ సరెండర్ లీవ్ బకాయిలు,జడ్పీ పిఎఫ్ బకాయిలు, డిఆర్ ఏరియర్స్, గత పిఆర్సి ఏరియర్స్ చెల్లించవలసిందిగా స్వర్ణాంధ్ర టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు సయ్యద్ సాలర్ ప్రధాన కార్యదర్శి రామచంద్రన్, గౌరవ అధ్యక్షుడు మీర్జా రియాజ్ హుస్సేన్ ప్రభుత్వాని కోరారు.

## రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

**కంచికచర్ల డిసెంబర్ 29 మేజర్ న్యూస్ :** మండలంలోని పరిటాల సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి చెందిన సంఘటన ఆదివారం ఉదయం చోటుచేసుకుంది.సేకరించిన సమాచారం ప్రకారం పరిటాల గ్రామానికి చెందిన జమలమ్మ ఎంవిఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో స్విపర్ గాపనిచేస్తుంది. ఆదివారం ఉదయం విధులు ముగించుకొని తిరిగి ఇంటికి వెళ్తున్న క్రమంలో రోడ్డు దాటుతుండగా కారు ఢీ కొనడం జరిగింది. ఈ ప్రమాదంలో ఆమె సంఘటన స్థలంలోనే మృతి చెందినట్లు తెలిసింది. స్థానిక పోలీసు వారు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నందిగామ తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## 30వ తేదీ ప్రజా సమస్యల పరిష్కార వేదిక

**విజయవాడ మేజర్ న్యూస్ :** సోమవారం కలెక్టరేట్ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో ప్రజా సమస్యల పరిష్కార (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమం ద్వారా ప్రజల నుండి అర్జీలు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ తెలిపారు. జిల్లా కేంద్రంతో పాటు అన్ని మండల కేంద్రాలు, మునిసిపల్ కార్యాలయాలు, డివిజన్ స్థాయిలో కూడా ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమం జరుగుతుందని, ప్రజలు ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.



## మంత్రి దుర్గేష్, డిప్యూటీ స్పీకర్ ఆర్ఆర్ఆర్‌కు స్వాగతం పలికిన ఎమ్మెల్యే కుమార్ రాజా

**పామర్రు డిసెంబర్ 29 మేజర్ న్యూస్ :** కూచిపూడి లో జరుగుతున్న కూచిపూడి పతాక స్వర్ణోత్సవాలలో పాల్గొనేందుకు విచ్చేసిన శాసనసభ డిప్యూటీ స్పీకర్ రఘురాం కృష్ణ రాజు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ లకు స్థానిక శాసన సభ్యులు వర్ల కుమార్ రాజా పామర్రు సెంటర్లో తెలుగుదేశం పార్టీ నాయ కులతో కలిసి ఘన స్వాగతం పలికారు. ముందుగా మంత్రి దుర్గేష్ పార్టీ కార్యాలయానికి రాగా ఆయనను ఎమ్మెల్యే కుమార్ రాజా సత్కరించారు. అనంతరం డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజుకు ఘన స్వాగతం పలికి ఆయనను, మంత్రి దుర్గేష్ ను కూచిపూడి ఉత్సవాలకు తోడ్కొని వచ్చారు. ఎమ్మెల్యే తో పాటు కృష్ణాజిల్లా ప్రాజెక్టు కమిటీ వైస్ చైర్మన్ వల్లూరుపల్లి గణేష్, జనసేన పార్టీ పామర్రు నియోజకవర్గ ఇన్చార్జి తాటిశెట్టి నరేష్, పార్టీ సీనియర్ నాయకుడు గొట్టిపాటి లక్ష్మీ దాసు తదితరులు ఘన స్వాగతం పలికిన వారిలో ఉన్నారు.

## నూతన గృహప్రవేశ వేడుకల్లో జోగి, కైలే



**పామర్రు డిసెంబర్ 29 మేజర్ న్యూస్ :**వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, పమిడిముక్కల మాజీ ఎంపీపీ శొంఠి వెంకటేశ్వరావు నూతనంగా నిర్మించిన గృహప్రవేశ కార్యక్రమంలో మాజీ మంత్రి జోగి రమేష్, స్థానిక మాజీ శాసనసభ్యుడు కైలే అనిల్ కుమార్ లు పాల్గొన్నారు. పామర్రు మండలం కనుమూరు గ్రామంలో నూతనంగా నిర్మించిన ఈ గృహప్రవేశ కార్యక్రమంలో వీరితోపాటు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు, కార్యకర్తలు పాల్గొని వెంకటేశ్వరరావు కు శుభాకాంక్షలు తెలియజేశారు.

## ప్రజల నుండి సమస్యలు అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే



**పామర్రు డిసెంబర్ 29 మేజర్ న్యూస్ :** పెదపారుపూడి మండలం వింజరంపాడు గ్రామం హరిజనవాడలో పర్యటించిన పామర్రు శాసనసభ్యుడు వర్ల కుమార్ రాజా స్థానికులను అడిగి సమస్యలు తెలుసుకున్నారు. గ్రామంలో ప్రధానంగా రహదారులు, డ్రైన్ లో సమస్యలు పరిష్కరించాలని గ్రామస్తులు ఎమ్మెల్యేకు విన్నవించారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద గ్రామాల్లో సిసి రోడ్ల ఏర్పాటు చేస్తున్నామని, అనంతరం పక్కా డ్రైన్ లను నిర్మించడం ద్వారా సమస్యను పరిష్కరిస్తామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుమార్ రాజా గ్రామస్తులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కుమార్ రాజా తో పాటు తెలుగుదేశం పార్టీకి చెందిన పలువురు స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బుద్ధప్రసాద్ సహకారంతో సీసీ రోడ్లు



**చల్లపల్లి మేజర్ న్యూస్ :** ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ సహకారంతో సీసీ రోడ్లు నిర్మిస్తున్నట్లు ఎంపిటీసీ మేకా సత్యనారాయణ ప్రసాద్ (బంగారు బాబు) తెలిపారు. అదివారం చల్లపల్లి మండలం పాగోలు శివారు శ్రీనగర్ లో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులు రూ.ఆరు లక్షలతో నూతన సీసీ రోడ్డు నిర్మించారు. ఈ నిర్మాణ పనులను ఎంపీటీసీ బంగారుబాబు ప్రారంభించి పరిశీలించారు. కార్యక్రమంలో జనసేన నేత మిరియాల జితేందర్, గ్రామ పెద్దలుతదితరులు పాల్గొన్నారు.

# నాటక రంగానికి సూరగం సేవలు చిరస్మరణీయం



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** దివిసీమలో పౌరాణిక, సాంఘిక నాటక రంగాలకు కీర్తిశేషులు సూరగం రామచంద్రరావు సేవలు చిరస్మరణీయమని పలువురు కళాకారులు కొనియాడారు. ఆదివారం ఆరో వార్డులో రామ చంద్రరావు పార్వతమ్మ దంపతుల సంస్మరణ కార్యక్రమం వారి కుమారులు సూరగం జగన్మోహనరావు,రామకృష్ణ ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ పౌరాణిక రంగస్థల నటులు పుప్పాల వీరాంజనేయులు అధ్యక్షతన జరిగిన కార్యక్రమం తొలుత రామచంద్రరావు పార్వతమ్మల విగ్రహాలకు పూలదండలు వేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో కృష్ణా యూనివర్సిటీ ప్రొఫెసర్ ఆనంద్ పాల్గొని ప్రసంగించారు కీర్తిశేషులు రామచంద్రరావు తెలుగు నాటక రంగానికి చేసిన సేవలు మరువలేనివి అన్నారు. నాటక రంగం ద్వారానే ఈనాడు తెలుగు దశదిశలా విరాజుల్లుతుందన్నారు.తెలుగు భాష ఔన్నత్యాన్ని గొప్పతనాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన రంగం సాంఘిక, పౌరాణిక నాటక రంగాలేఅని చెప్పారు. తెలుగు భాషను ముమ్మూర్తుల అమలు చేస్తున్న ఏకైక రంగం నాటక రంగమే అన్నారు నాటక రంగం బతికున్నంత కాలం తెలుగు భాషకు ఎటువంటి డోకా లేదని, అందువల్ల నాటక రంగాన్ని ప్రోత్సహించడం అంటే తెలుగు భాషను ప్రోత్సహించడం, గౌరవించడమే అన్నారు. ఈ సందర్భంగా పలువురు కళాకారులు వారు నటించిన పౌరాణిక, సాంఘిక నాటకాలలోని పాత్రల ప్రత్యేకతను వివరించారు. చల్లపల్లి కి చెందిన బోలెం రామారావు మాయల ఫకీరు లోని పాత్ర డైలాగులను ప్రదర్శించి సభికులను ఉత్తేజ పరచారు. అనంతరం కళాకారు లు పుప్పాల వీరాంజనేయులు, పి నాంచారయ్య, బి అర్జున రావు, వేముల అంకంబొట్లు, నారాయణరావు, ఆర్ వీర ఆచార్యులు కారాని రామకుమార్ సుదగాని వీర వెంకట రంగారావు, గాజుల కృష్ణమూర్తి నాయుడు, బోలెం రామారావు, వేముల సూరిబాబు, బెల్లంకొండ ఏడుకొండలు, హార్మోనిస్ట్ చింతలపూడి నాగేశ్వరరావు, తబలిస్ట్ రామకృష్ణ, కిలారినెట్ వాయించిన నారేపాలెం వేణులను ఐపిఎస్ అధికారి శ్రీధర్ బాబు చేతుల మీదుగా శాలువాలు కప్పి జ్ఞాపకలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పలువురు కళాకారులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ఎస్.ఎస్.ఆర్. "బయోగ్రఫీ" ఆవిష్కరించనున్న ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్

## దివంగత పాత్రికేయ మిత్రులకు సంతాప తీర్మానం ప్రవేశ పెట్టనున్న ఎస్.ఎస్.ఆర్.



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** పత్రికా రంగంలో విశేషమైన సేవలు అందించిన దివంగత పాత్రికేయ మిత్రులను గుర్తుచేసుకుంటూ వారికి సంతాప తీర్మానం ప్రవేశపెట్టనున్నట్లు సీనియర్ పాత్రికేయుడు ఎస్. ఎస్. ఆర్. ఆంజనేయులు తెలిపారు. సోమవారం ఉదయం 10 గంటలకు బంటుమిల్లి లో రిటైర్డ్ ఉద్యోగుల భవనంలో పాత్రికేయ మిత్రుల ఆత్మీయ సమావేశం సీనియర్ పాత్రికేయులు ఎస్. ఎస్. ఆర్. ఆంజనేయులు అధ్యక్షతన జరుగుతుంది. ఈ సమావేశంలో స్థానిక శాసన సభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరవుతున్నారు. పలువురు ప్రముఖ పాత్రికేయులు, అధికారులు, పోలీస్ అధికారులు, అనధికారులు హాజరవుతున్నారు. బంటుమిల్లి పలువురు పాత్రికేయులకు ఎస్. ఎస్. ఆర్. ఆంజనేయులు గతంలో పత్రికా రంగంలో శిక్షణ ఇచ్చారు. ఆనాడు పాత్రికేయులుగా పనిచేసిన వారిలో కొందరు దివంగతులైనారు. వారిలో మల్లిఖార్జున రావు మచిలీపట్నం ఈనాడు స్టాఫ్ రిపోర్టర్ గా పనిచేశారు. అనారోగ్య కారణంతో ఆయన మరణించారు. అలాగే ఆంధ్ర భూమి రిపోర్టర్ గా పనిచేసిన దివంగత ఈదా రాంబాబు కరోనా సమయంలో మరణించాడు. అలాగే ఈశ్వర్ అను వారు చిన్న వయస్సులో మరణించారు. వారిని గుర్తుచేసుకుంటూ సీనియర్ పాత్రికేయులు ఎస్. ఎస్. ఆర్. ఆంజనేయులు ఒక తీర్మానం ప్రవేశ పెడతారు. ఈ తీర్మానాన్ని బంటుమిల్లి ఆంధ్రపత్రిక విలేకరి దూసనపూడి శివరామ్ ప్రసాద్ బలపరుస్తారు. ఆయన పలురంగాలలో సేవలు అందించారు. తొలుత టైప్ మాస్టర్, సోషల్ వర్కర్, పాత్రికేయుడు, ప్రజా సమస్యల పోరాట సమితి కన్వీనర్, మధ్య నిషేధ కమిటీ పోరాట సమితి కన్వీనర్, ప్రభుత్వ సంపూర్ణ మద్య నిషేధ సలహా సంఘం కృష్ణా జిల్లా సభ్యునిగాను పనిచేశారు.పోలీస్ మైత్రీ సంఘం సభ్యునిగా పనిచేశారు. కృష్ణాజిల్లా కలెక్టర్లు,పోలీసు అధికారులు, జిల్లా అధికారులతో మంచి గుర్తింపు పొందారు. తెలుగుదేశం పార్టీ ప్రారంభం నుండి ఎస్. ఎస్.ఆర్. ఆంజనేయులు అదే పార్టీలో కొనసాగుతున్నారు.ఈ నేపథ్యాన్ని పురస్కరించుకుని ఎస్.ఎస్.ఆర్.ఆంజనేయులు "బయోగ్రఫీ" మంచిర్యాల రిటైర్డ్ పోలీస్ సూపరింటెండెంట్ గూడూరి సత్యనారాయణ మూర్తి ఇటీవల ఆవిష్కరించారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో కూడా ఆయన "బయోగ్రఫీ" పెడన శాసన సభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ ఆవిష్కరిస్తారు.

### నేస్తమా ఎలా ఉన్నావు అని ఆనందభాష్పాల మధ్య

# 1989-90 పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం





**పెడన మేజర్ న్యూస్ :** నేస్తమా ఎలా ఉన్నావు అని ఒకరిని ఒకరు ఆనంద భాష్పాల మధ్య పలకరించుకుంటూ తమ చిన్ననాటి తీపి మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఆత్మీయ సమ్మేళనాన్ని భట్టా జ్ఞాన కోటయ్య జిల్లా పరిషత్ హైస్కూల్ 1989–90 పదవ తరగతి పూర్వ విద్యార్థుల గొప్ప కార్యక్రమాన్ని నిర్వహించుకున్నారు. ఈ మేరకు ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం పాఠశాలలో ఆదివారం సంతోషంగా జరిగింది. ఈ సందర్భంగా వారు 35 సంవత్సరాల అనంతరం ఈ కలయిక ఎంతో ఆనంద ఉత్సాహంతో మునిగి తేలే ఆడారు. సుమారు 300 మంది పూర్వం విద్యార్థి, విద్యార్థులు కలవడం విశేషం. వారు చదువుకునే సంవత్స రంలో ఉపాధ్యాయులుగా పని చేసిన వారిని ఆహ్వానించి వారిని నూతన వ స్త్రాలతో సత్కరించి పాదాభివందనం చేశారు. అనంతరం వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థినులకు మ్యూజికల్ చైర్స్ నిర్వహించి బహుమతులు అందించారు. ఈ ఆత్మీయ కలయిక ద్వారా




రాబోయే రోజుల్లో అనేక సేవా కార్యక్రమాలు రూపకల్పన చేయాలని ప్రతిపాదించుకున్నారు. ఈ కార్యక్రమం కోసం గత రెండు నెలలుగా ఆహ్వాన కమిటీ కృషితో రాష్ట్రంలోనే కాకుండా ఇతర దేశాల నుండి కూడా విద్యార్థులను సమీకరించారు. వారి సహాయ సహకారాలతో అత్యంత అద్భుతంగా ఇంత వరకు ఎవరు చేయలేని రీతిలో ఈ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంతటి గొప్ప కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి వారిని సత్కరించడాన్ని ఉపాధ్యాయులు అభినందించారు. అనంతరం వారందరూ కలిసి సహబంతి భోజనాలు చేశారు.ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు గోవర్ధన్ రావు, రిటైర్డ్ ఉపాధ్యాయులు మంజుసుభాషిని, భానుమతి, రవీంద్ర, బాజీ, తేజవతి, కే గ్లోరీ, బషీర్ అహ్మద్, రవీంద్ర, కృష్ణారావు, జక్కుల చిదంబరం మిత్ర బృందం, తదితరులు పాల్గొన్నారు.

# మచిలీపట్నం సమగ్రాభివృద్ధికి ప్రణాళికలు

## రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డు చైర్మన్ కృష్ణయ్యతో కలిసి నగరంలో పర్యటించిన మంత్రి కొల్లు రవీంద్ర





**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** మచిలీపట్నం నగర సమగ్ర అభివృద్ధికి ప్రణాళికలు రూపొందిస్తున్నామని రాష్ట్ర గనులు భూగర్భ వనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు.ఆదివారం ఉదయం మంత్రి, రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ చైర్మన్ కృష్ణయ్య, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఇతర అధికారులతో కలిసి మూడు స్తంభాల సెంటర్ సమీపంలోని డంపింగ్ యార్డు, కుమ్మరిగూడెంలోని ఖాళీ ప్రదేశం, పోతేపల్లి జ్యువెలరీ పార్కులను సందర్శించి పరిస్థితులను పరిశీలించారు. అనంతరం వారు కలెక్టరేట్లోని జిల్లా కలెక్టర్ చాంబర్లో పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్, మున్సిపల్, రెవిన్యూ శాఖ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. పిదప ఆయన స్థానిక రహదారులు భవనాలు అతిథి గృహంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మచిలీపట్నం ఎంతో చరిత్ర కలిగిన నగరమని, భారతదేశంలో రెండో మున్సిపాలిటీగా 1864లో ఏర్పడిందన్నారు. నగరం కార్పొరేషన్గా ఏర్పడిన అనంతరం గత ప్రభుత్వ పాలకులు ఎటువంటి అభివృద్ధి చేయలేదని, ప్రస్తుతం నగరాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి ఒక ప్రత్యేక గుర్తింపును తీసుకువచ్చేందుకు కూటమి ప్రభుత్వం సమగ్ర ప్రణాళికలు రూపొందిస్తుందన్నారు. ఇందులో భాగంగా రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ చైర్మన్ కృష్ణయ్య నగరానికి విచ్చేసి పరిస్థితులను పరిశీలించడం జరిగిందని, ఈ నేపథ్యంలో ఆయా సమస్యలపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్షించామన్నారు. అన్ని ప్రభుత్వ శాఖల సమన్వయంతో పచ్చదనం, పారిశుద్ధ్యం నిర్వహణ, కాలుష్య నివారణకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు మంత్రి తెలిపారు.రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ చైర్మన్ మాట్లాడుతూ ఇటీవల అక్టోబర్ రెండవ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమంలో భాగంగా నగరానికి విచ్చేసిన సందర్భంలో డంపింగ్ యార్డ్‌ను పరిశీలించి, ఎంతోకాలంగా అక్కడ పేరుకుపోయిన చెత్తను తక్షణమే తరలించి నగరాన్ని పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారన్నారు. ఈ నేపథ్యంలో మరల ముఖ్యమంత్రి నగరాన్ని సందర్శించేనాటికి సుందరంగా తీర్చిదిద్దుతామన్నారు. అదేవిధంగా జువెలరీ పార్కును సందర్శించి ఆ ప్రాంతంలోని డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేకపోవడం, రసాయనాల వినియోగంతో ఆ ప్రాంత భూగర్భ జలాలు కాలుష్యం కావడం తదితర సమస్యలను పరిశీలించడం జరిగిందన్నారు.త్వరలో డంపింగ్ యార్డులోని చెత్తను తరలించి ఆ ప్రాంతంలో పార్కు నిర్మాణానికి అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నట్లు ఆయన తెలిపారు. నగర సుందరీకరణకు ప్రజల సహకారం ఎంతో అవసరమని చెబుతూ తడి పొడి చెత్తను వేరువేరుగా నిర్వహించాలని, స్థానిక సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు దీనిలో భాగస్వామ్యం కావాలని ఆయన కోరారు. నగర సుందరీకరణకు అవసరమైన నిధులను సమీకరించేందుకు వివిధ ప్రభుత్వ శాఖల సహకారంతో సమగ్ర ప్రణాళికను రూపొందిస్తున్నామన్నారు. పరిశ్రమల ఏర్పాటు ద్వారానే ఉపాధి కల్పన, ఆర్థిక అభివృద్ధి, ప్రగతి సాధ్యం అన్నారు. మచిలీపట్నం నగరాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకు వెళ్లేందుకు నగరాన్ని పరిశుభ్రంగా ఉంచుతూ కాలుష్య రహితంగా చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నామన్నారు. పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ జోనల్ అధికారి జోత్స్న, రీజనల్ అధికారి శ్రీనివాసరావు, బందరు ఆర్డీవో కే స్వాతి, నగర పాలక సంస్థ మున్సిపల్ కమిషనర్ బాపిరాజు, తహసిల్దార్ మధుసూదనరావు, కూటమి నాయకులు బండి రామకృష్ణ, కుంచె నాని, గోపు సత్యనారాయణ, లంకె నారాయణ ప్రసాద్, మాదివాడ రాము తదితరులు పాల్గొన్నారు.

## హైందవ శంఖారావం విజయవంతం చేయండి.. జనవరి 5 చలో విజయవాడ



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** జనవరి 5వ తేదీ విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో విశ్వహిందూ పరిషత్ జిల్లా కార్యదర్శి లింగం బసవ శంకర్రావు పిలుపునిచ్చారు. ఆదివారం మండల పరిధిలోని మోదుమూడి గ్రామంలో దేవాలయాల వద్ద దీనికి సంబంధించిన కరపత్రాలను గ్రామస్తులకు పంపిణీ చేసి మాట్లాడారు. దేశం స్వతంత్రాన్ని పొంది 77 సంవత్సరాలు పూర్తయినప్పటికీ హిందువులకు మాత్రం తమ దేవాలయాలను తాము నిర్వహించుకునే స్వతంత్రత నేటికీ రాలేదని హిందూ దేవాలయాలను ప్రభుత్వ నియంత్రణ నుండి విముక్తులనుచేసి ఒక ఉత్తమ కార్మికవ్యవస్థకు అప్పగిస్తూ వెంటనే విశ్వహిందూ పరిషత్ ఒక జాతీయ ఉద్యమానికి శ్రీకారం చుట్టిందన్నారు. ఇందులో భాగంగా సెప్టెంబర్ 30వ తేదీన దేవాలయాలకు స్వయం ప్రతిపత్తి కలిగిస్తూ చట్ట సవరణ చేయాలని కోరుతూ దేశంలోని అన్ని రాష్ట్రాల గవర్నర్లకు వినతి పత్రాలను సమర్పించడం జరిగిందన్నారు దేవాలయాలలో దేవాలయ ధర్మాదాయ శాఖలో పనిచేస్తున్న అన్యమత ఉద్యోగులను తొలగించాలని హిందూ దేవాలయాల భూములలో అన్యమసస్తుల ద్వారా నిర్మించబడ్డ కట్టడాలను వెంటనే తొలగించాలని దేవాలయాల పరిసరాలలోని దుకాణాలు అన్ని హిందువులకు మాత్రమే కేటాయించాలని ఔట్సోర్సింగ్ ఉద్యోగులలో కూడా హిందువులు మాత్రమే ఉండాలని మొత్తం 10 డిమాండ్లతో కూడిన వినతి పత్రం సమర్పించడం జరిగినది అన్నారు హిందువుల మనోభావాలను సమస్యలను అర్థం చేసుకొని ప్రభుత్వాలు వెంటనే స్పందించాలని లక్ష్యంతో ఆంధ్ర ప్రదేశ్ లోని విజయవాడలో జనవరి 5 ఆదివారం జరిగే హైందవ శంఖారావం,భారీ బహిరంగ సభలో లక్షలాదిగా పాల్గొని విజయవంతం చేయాలని కోరుతూ గ్రామంలో కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విశ్వహిందూ పరిషత్ ప్రముఖ్ అన్నపరెడ్డి కృష్ణ, తిరుమల తిరుపతి దేవస్థానం మోపిదేవి మండల ధర్మాచార్యులు గరికిపాటి వీరాంజనేయులు, మొవ్వ రఘు శేఖర ప్రసాద్, కొండవీటి పూర్ణిమ, గ్రామంలోని పెద్దలు భక్తులతో పాటు పలువురు పాల్గొన్నారు.



## పడిపూజ కార్యక్రమంలో ఎమ్మెల్యే కుమార్ రాజా

**పామర్రు డిసెంబర్ 29 మేజర్ న్యూస్:** పెదపారుపూడి మండలం వింజరంపాడు గ్రామంలో జరిగిన అయ్యప్ప స్వామి పడిపూజ కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా పాల్గొన్నారు. గ్రామానికి చెందిన కొమ్మ లక్ష్మణరావు స్వామి ఇంటి వద్ద ఏర్పాటుచేసిన పడిపూజ కార్యక్రమానికి ఆయన హాజరై స్వాములతో కలిసి పూజ, భజనకార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయనతో గురు స్వామి పడి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహింపజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కుమార్ రాజా తో పాటు తెలుగుదేశం పార్టీకి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆప్యాయంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక





### ముందుగానే నూతన సంవత్సర సంక్రాంతి సంబరాలను తలపించాయి

### గురువులను సన్మానించిన అలనాటి విద్యార్థులు

**కంచికచర్ల డిసెంబర్ 29 మేజర్ న్యూస్ :** కంచికచర్లలో ముందస్తుగా నూతన సంవత్సర సంక్రాంతి సంబరాలు తలపించే విధంగా 2004-05 పదవ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక స్థానిక ఓసి కళ్యాణ మండపంలో ఆదివారం ఘనంగా జరిగింది. వివిధ రంగాల్లో స్థిరపడిన అలనాటి విద్యార్థిని విద్యార్థులు రెండు దశాబ్దాల తర్వాత కలుసుకొని రోజంతా అత్యంత ఉల్లాసంగా ఉత్సాహంగా ఆనందోత్సాహాలతో గడిపారు. ఒకరినొకరు ప్రస్తుతం ఏ హోదాలో ఉన్నారో పరిచయం చేసుకుంటూ ఉద్వేగ భరిత క్షణాలు గడిపారు. అలనాటి మధుర స్మృతులు నెమరు చేసుకుంటూ, ప్రస్తుత జీవనంలో స్థిరపడిన అంశాల గురించి చర్చించుకుంటూ రోజంతా గురువులతో మమేకమై ఉల్లాసంగా గడిపారు. ఆనాడు గురువులు తమను తీర్చిదిద్దిన విధానాల గురించి, తమ పురోభివృద్ధికి గురువులు ఎంతగానో తోడ్పడ్డారన్న విషయాల గురించి నెమరు వేసుకున్నారు. 2004-05 బ్యాచ్ పూర్వ విద్యార్థుల కలయిక కార్యక్రమానికి ముఖ్యఅతిదులుగా కంచికచర్ల జడ్పీహైస్కూల్ విశ్రాంత ప్రధానోపాధ్యాయులు, విశ్రాంత డివైఇఓ ఎం. జార్జి రాజు, ఆచార్యులు మాస్టారు, కె. విజయ శ్రీ, రోహిణి, కపలవాయి ఓంకార్, కె. రఘునాథ ప్రసాద్, మొయినుద్దీన్, విజ్ఞాన్ విద్యాసంస్థల అధినేత గంగిరెడ్డి రంగారావు మాస్టారు, గౌతమి స్కూల్ అబ్బూరి రామారావు తదితర ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ మార్గదర్శకత్వంలో విద్యార్థులు నేడు ఉన్నత స్థితికి చేరుకోవటం తమకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. రెండు దశాబ్దాల తర్వాత కూడా తమ స్నేహ బంధాన్ని నిలుపుకుంటూ ఒకరినొకరు కలుసుకోవడం, స్నేహపూర్వక వాతావరణంలో తమ భావాలను వ్యక్తీకరించుకోవడం అనందదాయకం అన్నారు. ఉన్నత ఉద్యోగాలు చేపట్టిన ప్రతి ఒక్కరు సమాజం పట్ల కూడా గురుతర బాధ్యత వహించి, ఆపన్నులను ఆదుకోవాలని కోరారు. తమ బిడ్డలను సైతం ఉన్నత విద్యావంతులుగా, ఉన్నత వ్యక్తిత్వంతో తీర్చిదిద్దాలని ఆకాంక్షించారు. చిన్ననాటి నుండే వాళ్లకి ఉన్నత విలువలు నేర్పాలన్నారు. సుమారు వందమందికి పైగా విద్యార్థులు 35 మంది గురువులను ఒక వేదికపై చేర్చటం ఒక అపూర్వ కలయిక అని, సంక్రాంతి పండుగలా వేడుక నిర్వహించడం అభినందించదగ్గ విషయం అన్నారు. ఇటువంటి కార్యక్రమాలు ద్వారా గురుశిష్యుల మైత్రి బంధం భావితరాల వారికి తెలియ చెప్పినట్లు అయిందన్నారు. విద్యార్థులందరికీ అలనాటి ఉపాధ్యాయులు ఆశీస్సులు అందజేశారు. తమ గురువులు, నేర్పిన చదువు బాట వల్లే మేము ఈ స్థితిలో ఉన్నామని వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా తమ గురువులను విద్యార్థిని విద్యార్థులు శాలువాలతో, మెంటోలతో ఘనంగా సన్మానించి ఆశీస్సులు అందుకున్నారు. అనంతరం పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. మాధవరపు శ్రీకాంత్, వేమా కృష్ణ చైతన్య, గుండా సాయి గణేష్, పోలిశెట్టి శ్రావణి కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.



## ఎమ్మెల్సీను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే సింహాద్రి

**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** మాజీ మంత్రి, ఎమ్మెల్సీ చెన్నం శెట్టి రామచంద్రయ్య కుమారుడు శనివారం అనారోగ్యంతో మరణించారు. అవనిగడ్డ మాజీ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. రామచంద్రయ్యకుమారుడు విష్ణు సరూప్ శనివారము అస్వస్థకు గురై చికిత్స పొందుతూ హైదరాబాదులో మృతి చెందారు. విషయం తెలుసుకున్న సింహాద్రి రమేష్ బాబు దివి మార్కెట్ యార్డు చైర్మన్ పడవకొల్లు నరసింహారావు లు ఆదివారం కడప జిల్లా చలమారెడ్డి పరిధిలోని రామచంద్రయ్య ఫామ్ హౌస్ లో విష్ణు స్వరూప్ భౌతిక కాయాన్ని సందర్శించి, పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.విశ్వరూప్ ఆకస్మిక మరణం దురదృష్టకరమని ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ రామచంద్రయ్య కుటుంబ సభ్యులుకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

### పట్టపగలు ప్రభుత్వ కార్యాలయాల్లో..

## లైట్లు వెలుగుతున్న పట్టించుకోరా ?







**కంచికచర్ల డిసెంబర్ 29 మేజర్ న్యూస్ :** మండలంలో గల పలు ప్రభుత్వ కార్యాలయాలలో సెలవులు రోజుల్లో కూడా పగలు విద్యుత్ దీపాలను వెలిగించి సిబ్బంది వెళ్లిపోతున్నారు.విద్యుత్ కొరతతో ప్రభుత్వం ఇబ్బందులు పడుతున్నా ప్రభుత్వ ఉద్యోగులకు చీమకుట్టినట్లైనా లేదా అనే విమర్శలు వస్తున్నాయి. మండల కేంద్రంలో సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, ఇత్యాది ప్రభుత్వ కార్యాలయాలలో సెలవు ముందు రోజు కార్యాలయాలు మూసివేస్తున్న సిబ్బంది ఆ కార్యాలయాలలో వెలుగుతున్న విద్యుత్ దీపాలు మాత్రం ఆర్పటం లేదు.దీనితో రెండు రోజులు పాటు ఆ దీపాలు కార్యాలయాలలో వెలుగుతూనే ఉన్నాయి. రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ పొదుపు పొదుపు అని పదేపదే చెబుతున్నా సిబ్బంది చెవులకు మాత్రం సోకటం లేదు.గ్రామస్థాయిలో కూడా సచివాలయాలు,రైతు సేవ కేంద్రాలు లైబ్రరీలు ఇలా అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో కూడా గదులలో సైతం ట్యూబులైట్లు వెలుగుతూనే ఉన్నాయి. ఫ్యాన్లు తిరుగుతూనే ఉంటాయి.దీనివల్ల ప్రభుత్వానికి నష్టం వాటిల్లుతుంది. ప్రభుత్వ సిబ్బంది ఇప్పటికైనా విద్యుత్తును ఆదా చేస్తారని ఆశిద్దాం.

## 30వ తేదీ సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక



### జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ

**మచిలీపట్నం, మేజర్ న్యూస్** సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఉదయం 10:30 గంటల నుండి ప్రజా సమస్యల పరిష్కార వేదిక – మీకోసం (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమం నిర్వహించి ప్రజల నుండి అర్జీలు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లా కేంద్రంతో పాటు అన్ని డివిజన్, మండల కేంద్రాల్లో, మునిసిపల్ కార్యాలయాల్లో కూడా ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం జరుగుతుందని కలెక్టర్ వివరించారు.అర్జీదారులు ఈ విషయాన్ని గమనించి తమ ఫిర్యాదులను సమీపంలోని మండల కార్యాలయాలు లేదా మున్సిపల్ కార్యాలయాలలో సమర్పించుకోవచ్చున న్నారు. ప్రజలకి పాలనను మరింత చేరువ చేయడానికి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను మండల, మున్సిపల్ స్థాయిలకు ప్రభుత్వం వికేంద్రీకరించినట్లు ఆయన తెలిపారు.ప్రజలు ఈ విషయాన్ని గుర్తించి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవలసినదిగా జిల్లా కలెక్టర్ కోరారు.కార్యక్రమానికి హాజరయ్యే వివిధ ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు మాత్రం ఉదయం 9:30లకే హాజరు కావాలని జిల్లా కలెక్టర్ సూచించారు.

# యుక్త వయస్సు వచ్చిన పిల్లల తల్లిదండ్రులు తస్మాత్ జాగ్రత్త



### సామాజిక కార్యకర్త మెటికల శ్రీనివాసరావు

**జగ్గయ్యపేట, డిసెంబర్ 30, మేజర్ న్యూస్ :** ప్రపంచంలో భారత దేశం ఎటు పోతుందంటే ప్రతి ఒక్కరు దూసుకుపోతుందని చెప్పుతారు.దానిలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జగ్గయ్యపేట ప్రాంతం ఎటువైపు అంటే జగ్గయ్యపేట ప్రాంతంలో ఆర్థిక అసమానతలు, భర్తలు లేని వారి మహిళల శాతం ఓటు బ్యాంకే ఎక్కువని అందరికీ తెలిసిందే.ఇటువంటి వారు జగ్గయ్యపేట ప్రాంతంలో ఎక్కువ శాతం అని చెప్పుకోవచ్చు.దీనితో పిల్లల భాధ్యత పట్ల కన్న వారిని పోషించేందుకు వీరు ఎక్కువ శాతం కృషి చేయడంతో పిల్లల్ని జాగ్రత్తలను పట్టించుకునే పరిస్థితులు తక్కువేనని చెప్పుకోవచ్చు.దీనితో 15 సం.ల వయస్సు నుండి 21 సంవత్సరాల యువకులు చదువు సంధ్యల ను వదిలేసి రాజకీయలకు అట్రాక్షన్ అవుతున్నారు.దీనితో వీరు అవగాహన లేక కోమర దశ పిల్లలు ప్రధానంగా యువకులు చట్ట వ్యతిరేక వ్యసనాలకు అలవాటు పడుతున్నారు.అట్టి వారు సమాజంలో చదువుకుంటున్న యువతులను బుట్టలో పడేస్తున్నారు.దీనితో యువతుల తల్లిదండ్రులు చెడు చట్ట వ్యతిరేక వ్యసనాలకు అలవాటు పడ యువకుల వల్ల యువతుల కుటుంబాలలో కలాలం ఎర్పాడుతుంది.ఇటువంటి చట్ట వ్యతిరేక వ్యసనాల వల్ల యువకులు లైసెన్స్ లేకుండానే ముగ్గురు వ్యక్తులతో బైకులను నడపడం,సైలెన్సర్ పీకీ నడపడం,స్పీడ్ డ్రైవింగ్,అర్థ రాత్రి సైతం మద్యం మత్తులో వాహనాలు నడపడం,గంజాయి, సైకిల్ పంక్చర్ సొల్యూషన్ వాడకం,మత్తు పదార్థాల వ్యసనాలకు అలవాటు పడటం జరుగుతుందని తెలుస్తోంది.అటువంటి చట్ట వ్యతిరేక వ్యసనాలకు అలవాటు పడిన యువత రాత్రి సమయాలల్లో బహిరంగంగానే రోడ్ల వెంబడి గొడవలు పడుతున్న దృశ్యాలు సైతం నిఘా నేత్రాలలో నిక్షిప్తం అవుతున్నాయి.దీనితో పోలీసు ఎవ్వరో ఫోన్ చేయడంతో అట్టి వారిని అదుపులో తీసుకోగానే నాయకుల పలుకుబడితో ఏదొక్కటి చేసి పంపించేస్తున్నట్లు పలువురు బహిరంగంగానే తెలియజేస్తున్నారు.ఒక్క పక్క ముఖ్యమంత్రి నవ సమాజ స్థాపన కోసం యువత చట్ట వ్యతిరేక వ్యసనాలకు అలవాటు పడకుండా చర్యలు తీసుకునే ప్రయత్నం చేయాలని బహిరంగ ప్రకటనలు చేస్తున్నారు.ఈ సందర్భంలో జగ్గయ్యపేట ప్రాంతంలో కాలేజీకి వచ్చే సమయంలో, ఇండ్లకు వెళ్ళే సమయంలో విద్యార్థుల కూడలి వద్ద పోలీసులతో ప్రత్యేక పరివేక్షణ చేయాలని,రాత్రి 10 గంటల సమయంలో షాపులను బంద్ చేసిన సమయాలలో రోడ్ల పై విచ్చలవిడిగా వాహనాల పై తిరుగుతున్న యువకులను విచారించి వారిని అదుపులోకి తీసుకొని అట్టి తల్లిదండ్రులకు మొదటి సారి కౌన్సిలింగ్ ఇచ్చి మరోసారి వారి పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని,అదే విధంగా తప్పు చేసిన వారికి నాయకులెవ్వరైన మద్దతు తెలియజేయకుండా ఉండాలని,ఇప్పటికే 14 సంవత్సరాల పైబడిన యువకుల సర్వే చేపట్టి వారి ప్రాంతంలో చదువు, మంచి లక్షణాల పై ప్రభుత్వం అవగాహన కల్పించి మంచి సమాజ ఏర్పాటుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని,14 సంవత్సరాలు దాటిన తల్లిదండ్రులు పిల్లల మీద ప్రత్యేక శ్రద్ధ పెట్టి భావితరాలకు మంచి పౌరులుగా తీర్చి దిద్దాలని సామాజిక కార్యకర్త మెటికల శ్రీనివాసరావు సమాజంలో ప్రతి ఒక్కరి భాధ్యతను గుర్తు చేసుకోవాలి తెలియజేశారు.

## పేర్ని నానికీ ఇకపై నిద్రపట్టని రాత్రులే...



### బియ్యం దొంగిలించి, పెనాల్టీ ఎందుకు కట్టేవ్..
### అబద్ధాల చెప్పడం మానుకో : మంత్రి కొల్లు రవీంద్ర

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** మాజీ మంత్రి పేర్ని నానికి ఇకనుండి నిద్రలేని రాత్రులే ఉంటాయని రాష్ట్ర ఎక్సైజ్ శాఖ, గనుల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. ఆదివారం మచిలీపట్నంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రవీంద్ర మాట్లాడారు.అనుమతులతో పేర్ని నాని, భార్య పేరిట గోడౌన్ తనిఖీ చేయగా 7840 బస్తాల బియ్యం తేడా వచ్చిందని అధికారుల లెక్క తేల్చారని తెలిపారు. అయినా కూడ పేర్ని నాని కట్టు కథలు మానుకోలేదనారు. దాదాపు నెల రోజుల నుంచి విచారణ చేపట్టి, ప్రభుత్వం చర్యలు తీసుకోవడం జరుగుతున్నదనారు. మచిలీపట్నం నియోజకవర్గంలో అంతులేని అవినీతితో కోట్లాది రూపాయలు నాని దోచుకున్నారని ఆరోపించారు. నాని తండ్రి దగ్గర నుంచి ఏ వ్యాపారాలు లేవని, ప్రస్తుతం పలు రకాల వ్యాపారులు చేసే డబ్బు, పలువురి దోచుకోవడం వల్ల వచ్చిఅందనారు భార్యనీ కూడ మోసం చేసి ఇతరులపై బురద జల్లడం విడ్డూరం అన్నారు. పేర్ని నాని,నాకు సంబంధం లేని కేసులో ఇరికించి రాజకీయ కక్ష తీర్చుకున్నాడని రవీంద్ర తెలిపారు. చట్టపరంగా,అన్ని ఆధారాలతో యాక్షన్ వుంటుందనారు. పలువురు అండదండలతో చేసిన అక్రమాలు ఒక్కొక్కటి వెలుగులోకి వస్తాయన్నారు. నాని బినామీలకు సైతం ఇక నుంచి నిద్ర లేని రాత్రులేనని హెచ్చరించారు. గోడౌన్ లో బియ్యం, ఏ విధంగా దారి మలిలంచారో, విచారణ ద్వారా ప్రజలకు తెలియజేయడం జరుగుతుందన్నారు. జనసేన ఇంచార్జి బండి రామకృష్ణ మాట్లాడుతూ, పేర్ని నాని తప్పు చేసి, నీతులు చెప్పడం మంచిది కాదన్నారు. మోసాలు ఎప్పటికైనా ఇబ్బందని తెలుసుకోవాలన్నారు.

# 13,14 న ఎడ్ల ఫూటీ లాగుడు బలప్రదర్శన పోటీలు

**ఘంటసాల, మేజర్ న్యూస్:** ఘంటసాల లో రాష్ట్రస్థాయి ఎడ్ల ఫూటీలాగుడు బలప్రదర్శన పోటీలు సంక్రాంతి సంబరాల్లో భాగంగా తానా మాజీ అధ్యక్షుడు, దివంగత, డాక్టర్ గొర్రెపాటి నవనీత కృష్ణ మెమోరియల్ వారి ఆధ్వర్యంలో 2025 జనవరి 13,14 తేదీలలో నిర్వహిస్తున్నట్లు పీఏసీఎస్ మాజీ అధ్యక్షుడు బండి పరాత్పరరావు, శ్రీకాకుళం డీసీ చైర్మన్ అయినపూడి భాను ప్రకాష్ తెలిపారు.ఆదివారం రాష్ట్రస్థాయి ఒంగోలు జాతి వృషభరాజముల నాటు బండి పోలు రాధాడి ఫూటి లాగుడు బల ప్రదర్శన పోటీల కరపత్రాలను వారు పలువురు గ్రామ ప్రముఖుల తో కలిసి ఆదివారం ఘంటసాలలో ఆవిష్కరించారు. పరాత్పర రావు, భాను ప్రకాష్ మాట్లాడుతూ సంక్రాంతి పండుగ అనగానే రైతులు ఆరుగాలం శ్రమించి పండించిన ధాన్యాన్ని ఇంటికి తెచ్చుకుని సుఖ సంతోషాలతో ఉండే శుభదినం. ఈ పండుగను పురస్కరించుకొని ఘంటసాల లో రాష్ట్రస్థాయి ఒంగోలు జాతి వృషభరాజముల ఫూటీ లాగుడు పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రస్థాయి వృషభరాజముల పోటీల ప్రారంభానికి ముఖ్య అతిథులుగా అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్, ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్, మాజీ ఎంపీ కొనకళ్ల నారాయణరావు మచిలీపట్నం ఎంపీ వల్లభనేని బాలశౌరి, విశిష్ట అతిథులుగా రాష్ట్ర మంత్రులు కొల్లు రవీంద్ర, కొలుసు పార్థసారథి,జిల్లాలోని పలువురు ఎమ్మెల్యేలు హాజరుకానున్నట్లు తెలిపారు. జనవరి 13 సోమవారం ఉదయం 10 గంటలకు న్యూ జూనియర్స్ భాగంలో ప్రదర్శనలు. ఘంటసాల లో నిర్వహించబడతాయన్నారు. అలాగే జనవరి 14న ఉదయం 9 గంటలకు ఒంగోలు జాతి ఆవుల అందాల పోటీలు నిర్వహించబడతాయన్నారు. అదే రోజు మంగళవారం ఉదయం 10 గంటలకు జూనియర్స్ అండ్ సీనియర్స్ విభాగాల్లో ప్రదర్శనలు నిర్వహిస్తారన్నారు. జనవరి 13 సోమవారం న్యూ జూనియర్స్ విభాగంలో విజేతలైన వృషభ రాజముల యజమానులకు1వ బహుమతి రూ.30,000 రెండో బహుమతి రూ. 25,000 మూడో బహుమతి రూ. 20,000 నాలుగో బహుమతి రూ.15,000 ఐదో బహుమతి రూ. 10,000 ఆరో బహుమతి రూ. రూ. 5,000 అందజేస్తారన్నారు. అలాగే జనవరి 14న జూనియర్స్ అండ్ సీనియర్స్ విభాగంలో విజేతలైన వృషభరాజముల యజమానులకు 1వ బహుమతి రూ. 50,000 రెండో



బహుమతి రూ.40,000 మూడో బహుమతి రూ. 30,000 నాలుగో బహుమతి రూ. 20,000, ఐదో బహుమతి రూ.10,000 ఆరో బహుమతి రూ.5,000 అందజేస్తారన్నారు. అదేవిధంగా ఒంగోలు జాతి ఆవుల అందాల పోటీల్లో విజేతలైన వృషభరాజములకు ఒకటో బహుమతి రూ. 5,000 రెండో బహుమతి రూ.3,000 మూడో బహుమతి రూ. 2,000 నాలుగో బహుమతిగా రెండు దాన కట్టలు, ఐదవ బహుమతిగా ఒక దాన కట్ట అందజేస్తారన్నారు. ఈ ప్రదర్శన వివరాల కొరకు వేమూరి రాజేంద్రప్రసాద్ (9912430945) బండిపరాత్పరరావు (8919155334), కన్నెగంటి లక్ష్మీనారాయణ (9949319062) సంప్రదించగలరు. రాష్ట్రస్థాయి ఫూటి లాగుడు పోటీలకు వ్యాఖ్యాతగా, న్యాయ నిర్ణేత గా సూరపనేని రాధాకృష్ణ ప్రసాద్ (9490920887) వ్యవహరిస్తారని తెలిపారు. ఈ పోటీలలో న్యూ జూనియర్ కి సమయం పది నిమిషాలు కాగా న్యూ జూనియర్స్ విభాగానికి బరువు 200 కిలోలు(2 క్వింటాలు), అదేవిధంగా జూనియర్స్ అండ్ సీనియర్స్ విభాగానికి సమయం పది నిమిషాలు బరువు 250 కిలోలు (2.5 క్వింటాలు) అన్నారు. కరపత్రాల ఆవిష్కరణ కార్యక్రమంలో గ్రామ ప్రముఖులు కాకుమాని రంగారావు,వేమూరి రమేష్, ఆయినపూడి కోటేశ్వరరావు, దోనేపూడి కిషోర్, గొర్రెపాటి. శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# విలువలతో కూడిన వార్తలతో సమాజానికి నేటి దిన పత్రిక సూర్య దిశా నిర్దేశం



## నేటి దినపత్రిక సూర్య - 2025 క్యాలెండర్ ను ఆవిష్కరణలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

**నందిగామ, డిసెంబర్ 29, మేజర్ న్యూస్:** నేటి దిన పత్రిక సూర్య – 2025 క్యాలెండర్‌ను రాష్ట్ర విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య కాకాని నగర్ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రజలందరికీ తంగిరాల సౌమ్య నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మాట్లాడుతూ, నేటి దినపత్రిక సూర్య విలువలతో కూడిన వార్తలతో సమాజానికి దిశా నిర్దేశం చేస్తుందన్నారు. సమాజంలో పత్రికల పాత్ర కీలకమైందని, వీటికి స్వేచ్ఛ ముఖ్యమన్నారు. పత్రికల్లో పని చేసే జర్నలిస్టులకు పత్రికలకు కూడా స్వేచ్ఛ ఉండాలని సౌమ్య అన్నారు. ఎవరికి భయపడకుండా నిర్భయంగా నిస్సంకోచంగా వార్తలు రాసి నిజానిజాలను నిగ్గు తేర్చాల్సిన అవసరం పాత్రికేయులపై ఉందన్నారు. ప్రభుత్వం–ప్రజలకు మధ్య వారధి పత్రికలని, ప్రభుత్వం ప్రవేశపెట్టే సంక్షేమ అభివృద్ధి పథకాలు ప్రజలకు చేరువేయడంలో వాటి పాత్ర కీలకమని పేర్కొన్నారు. అనంతరం పార్టీ కార్యకర్తలందరికీ ఈ క్యాలెండరును పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నేటి దినపత్రిక సూర్య జిల్లా మేనేజర్, స్టాఫ్ రిపోర్టర్ ఎం. ఏ. ఖాజా మొహిద్దిన్, పాత్రికేయులు చాప సత్యనారాయణ, ఖాసీం, బాబురావు లతో పాటు సీనియర్ నాయకులు కోగంటి బాబు, కొప్పాకుల శ్రీనివాసరావు, కాసర్ల లక్ష్మీనారాయణ, స్థానిక తెలుగుదేశం పార్టీ నేతలు పాల్గొన్నారు.

# జగనన్న లేఅవుట్ ఎల్.పి 2లో మౌలిక సదుపాయాలు కల్పించాలి



**జగ్గయ్యపేట, మేజర్ న్యూస్ :** పట్టణంలో బలుసుపాడు రోడ్డులో ఉన్న జగనన్న లేఅవుట్ లో సరైన మౌలిక సదుపాయాలు లేవని ప్రజలు కోరగా ఆదివారం లే ఔట్ వెళ్లి స్థానిక ప్రజలు పడుతున్న ఇబ్బందులను, ఎదుర్కొంటున్నా సమస్యలను నియోజకవర్గ సమన్వయకర్త తన్నీరు నాగేశ్వరరావు అడిగి తెలుసుకున్నారు. విద్యుత్తు వీధి దీపాలు వెయించాలి. రోడ్డు, డ్రైనేజీ నిర్మాణ చేయాలి. మరుగునీరు, వ్యర్థాలు వల్ల దుర్వాసన తొలిగిచాలి. పిచ్చి చెట్లు, కంప తొలగించడానికి జంగిల్ క్లినిక్ చేయాలి. బి బితాగునీరుకి మోటార్లు, కనీసం నాలుగు బోర్లు ఏర్పాటు చేయాలి. కరెంట్ మీటర్లు త్వరితగతిన ఏర్పాటు చేయాలి. రేషన్ బండి ద్వారా నిత్య అవసరం (బియ్యం) సరుకులు నెలకి రెండు రోజులు వచ్చే ఏర్పాటు చేయాలి. ఈ సందర్భంగా తన్నీరు నాగేశ్వరరావు మాట్లాడుతూ జగన్ ఎంతో కలలుగన్న పేదవాడి సొంత ఇంటి కల నెరవేర్చాలి అని జగన్ ఆరోజు లేఅవుట్ ఏర్పాటు చేసి సొంతల్లులను పేదవారికి అందించారు. దీనిలో భాగంగా కూటమి ప్రభుత్వం వచ్చే ఆరు నెలలు అయినప్పటికీ ఆ లేఔట్ లో రోడ్ల, డ్రైనేజీ, విద్యుత్తు సమస్యతోటి ప్రజలు ఇబ్బంది పడుతూ అధికారులకి ఎన్నిసార్లు విన్న వించిన కానీ పట్టించకపోవటం, అలాగే రేషన్ బియ్యం బండి రాకపోవడం, డ్రైనేజీలు లేక మురుగునీరు పోక దుర్వాసన రావడం, స్ట్రీట్ లైట్లు వెలకపోవడం, తాగునీరు అందకపోవటం వంటి సౌకర్యాలు లేవని ప్రజలు వాపోయారు, అలాగే ఈ మౌలిక సదుపాయాలు అందుబాటులో లేకపోవడం వల్ల నిర్మాణంలో ఉన్న కొన్ని ఇల్లు నిర్మాణంలో ఆగిపోయినాయి, కరెంటు మీటర్లు ఏ మీటర్ కి ఆ మీటర్ బిల్లులు జనరేటర్ కాలేదని, ఒకే వ్యక్తికి 2000, 3000 యూనిట్లు కరెంటు బిల్లు చూపిస్తున్నారని, ఈ సమస్యను మున్సిపల్ కమిషనర్, ఎలక్ట్రిక్ ఏడి, తాహసిల్దార్ కి ఫోన్ ద్వారా తెలియజేయడం జరిగింది అని తక్షణమే సమస్యలని పరిష్కరించాలని పేర్కొన్నారు. వైఎస్ఆర్సిపి సమస్య ఎక్కడ ఉన్న తక్షణమే పరిష్కారం అయ్యేవరకు పోరాటం చేస్తుందని తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు వట్టెం మనోహర్, మున్సిపల్ వైస్ చైర్మన్ హఫీజున్నీసా – ఫిరోజ్ ఖాన్, విజయవాడ కనకదుర్గమ్మ అమ్మవారి దేవస్థాన డైరెక్టర్ నంబూరు రవి, ఎస్సీ సెల్ నాయకులు కన్నమల శామ్యూల్, సర్పంచ్ సూరిబాబు, ఎస్టి సెల్ నాయకులు బద్దు నాయక్, మాజీ డైరెక్టర్ నరసింహారెడ్డి, మన్నెప్పారావు, గోగుల వెంకయ్య, ఫోటోగ్రాఫర్ గోపి, గంగోలు వినోద్ కుమార్, స్థానిక నాయకులు సత్యనారాయణ, సత్య బాబు, సురేష్, బాబు, తదితరులు పాల్గొన్నారు.



## జాతీయ స్థాయి ఫెన్సింగ్ ఛాంపియన్ షిప్ పోటీలకు వర్షంత్, కార్తిక్ ఎంపిక

**గన్నవరం, డిసెంబర్ 29, మేజర్ న్యూస్ :** జనవరి 6 నుండి ఉత్తరాఖండ్ రాష్ట్రంలో జరిగే జాతీయ స్థాయి ఫెన్సింగ్ అండర్ 17 ఛాంపియన్ షిప్ పోటీలకు ఉమ్మడి కృష్ణా జిల్లా నుండి ఇద్దరు క్రీడాకారులు ఎంపికైనట్లు జట్టు శిక్షకులు ధనియాల నాగరాజు పత్రికలకు ఆదివారం తెలిపారు. కృష్ణా జిల్లా కార్యదర్శి నాగం సతీష్ బాబు ప్రోత్సాహం తో విజయవాడ వశిష్ఠ కళాశాల కానూరు కు చెందిన శాబర్ వ్యక్తి గత విభాగం లో అసమాన క్రీడా నైపుణ్యం ప్రదర్శించి తుది పోరు లో రజత పతకం సాధించిన వర్షంత్ జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు నాగరాజు తెలిపారు. అలాగే కంచికచర్ల ఏకత్వ ఇంటర్నేషనల్ స్కూల్ లో 8 వ తరగతి చదువు తున్న యం యన్ యల్ కార్తీక్ ఫోయిల్ వ్యక్తిగత విభాగం లోకాంశ్య పతకం సాధించి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు ధనియాల తెలిపారు. అలాగే బాలుర ఇప్పీ టీమ్ విభాగంలో కాంశ్య పతకం, శాబర్ బాలికల విభాగం లో కాంశ్య పతకం, బాలికల ఫోయిల్ విభాగంలో కాంశ్య పతకాలు సాధిందించినట్లు ఆయన తెలిపారు. కాగా శాబర్ బాలికల జట్టులో బి. శ్రీ దుర్గ, యన్. తనూజ కే. ధరణి శ్రీ, ఏ లిఖిత, ఫోయిల్ బాలికల జట్టు లో పి. కీర్తి, ఓ. దేవి, శ్రీ విద్య, వి సారిక బాలుర జట్టులో ఓ వెంకటేశ్వర రాజ్, యం. యన్. యన్ కార్తిక్, పి వి పవన్ కుమార్, సుప్రీత్ కృష్ణ బాలుర ఇప్పీ జట్టులో ఏ. రెహన్, యం యశ్విన్, కే సన్నీ, బి. చైతన్య కుమార్ లు ఉన్నారు. పతకాలు సాధించిన క్రీడాకారులను కార్యదర్శి నాగం సతీష్ బాబు, ధనియాల నాగరాజు, గోగులముడి విజయ్ కుమార్ అభినందించారు.



## ఎస్సీ వర్గీకరణ చేపట్టేలా చర్యలు తీసుకోవాలి

**విజయవాడ మేజర్ న్యూస్:** ఎస్సీ వర్గీకరణపై రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఏక సభ్య కమీషన్ చైర్మన్ రాజీవ్ రంజన్ మిశ్రాని ఏపీ ఎంఆర్పీఎస్ రాష్ట్ర కమిటీ కలిసి ఆదివారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు పేరుపోగువెంకటేశ్వర రావుమాదిగ మాట్లాడుతూ రాజ్యాంగం ద్వారా షెడ్యూల్డ్ కులాలకు ఇచ్చిన 15శాతం రిజర్వేషన్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో 1956 నుంచి నేటి వరకు ఎస్సీ లోని 59 కులాలకు అందాల్సిన రిజర్వేషన్ లు కేవలం ఒక మాల కులమే వలను తన్నుకుపోవడం వలన అని పెద్ద జనాభా కలిగిన మాదిగలు, ఉపకులాలకు ఏలాంటి నెలర్వేద ఫలాలు అందక వెనక బాటుతనానికి గురవుతున్నారన్నారు. మా పోరాటంలో భాగంగా 2024 ఆగస్టు 1న సుప్రీం కోర్టు 7 మంది సభ్యులతో కూడిన సుప్రీం న్యాయ ధర్మాసనం, ఎస్సీలను ఏబిసిడి గ్రూపులంగా వర్గీకరించే అధికారం రాష్ట్రాలకు ఉందని తీర్పునిచ్చిందని, ఈ తీర్పుని ఏపీఎంఆర్పీఎస్ స్వాగతిస్తుందన్నారు. గతంలో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావంలో మాదిగల్ని గుర్తించి రాజకీయ అవకాశాలు కల్పించిందన్నారు. అన్ని రంగాలలో సామాజికంగా అన్యాయానికి గురి కాబడ్డ మాదిగ, మాదిగ ఉపకులాలకు రాజ్యాంగం అందించిన రిజర్వేషన్ ఫలాలు అందాలన్న ఉద్దేశంతో ఏపీఎంఆర్పీఎస్ గా తమ అభిప్రాయాన్ని కమీషన్ ముందు ఉంచామన్నారు.



## అగ్ని ప్రమాద బాధితులకు మొగిలేశ్వరగుప్తా సాయం

**మోపిదేవి మేజర్ న్యూస్ :** అగ్ని పమాదంలో సర్వస్వం కోల్పోయిన కుటుంబానికి కృష్ణాజిల్లా ఆర్యవైశ్య సంఘం ఆధ్యాత్మిక కమిటీ చైర్మన్, రామకృష్ణ గ్రాండ్ వసతి గృహం(మోపిదేవి), మారుతి ఆనియన్స్ (చల్లపల్లి) సంస్థల అధినేత విస్సంశెట్టి మొగిలేశ్వర గుప్తా నేనున్నానంటూ ఆదుకునేందుకు ముందుకు వచ్చారు. మోపిదేవి మండలం కోసూరువారిపాలెం శివారు గొల్లపాలెం గ్రామానికి చెందిన దేవనబోయిన కోటేశ్వరరావు, వీరరాఘవుల గృహం అగ్ని ప్రమాదంలో కాలిపోయింది. విషయం తెలుసుకున్న మొగిలేశ్వరగుప్తా బాధిత కుటుంబానికి నూతన వస్త్రాలు, బియ్యం, నిత్యవసర సరుకులతో పాటు వెయ్యి రూపాయలు నగదును ఆదివారం అందజేశారు. ఈ పంపిణీ కార్యక్రమంలో మోపిదేవికి చెందిన విస్సంశెట్టి రాజాబాబు కోలుసు ధర్మారావు, రామకృష్ణ గ్రాండ్ సిబ్బంది ఓలేటి మాధురి, నీలం సరస్వతి, బాలసాని నాంచారమ్మ తదితరులు పాల్గొన్నారు.

## అతి పురాతన దేవాలయ నిర్మాణానికి భూరి విరాళం



**పెనుగంచిప్రోలు, మేజర్ న్యూస్ :** మండల కేంద్రం లో ఒక నాటి పెద కాంచీపురం గ్రామంలో అతి పురాతన కాలం నాటి శ్రీ స్వయంభూ శంభు లింగేశ్వర స్వామి వారి దేవాలయ నిర్మాణం, శ్రీ అయ్యప్ప స్వామి, సహా దేవతల, దేవాలయాల నిర్మాణం కొరకు, అనిగండ్లపాడు గ్రామ వాస్తవ్యులు పొందూరు నరసింహారావు కుమారుడు పొందూరు మదు, సౌమ్య దంపతులు ( యుఎస్ఏ సియో టల్ ) విరాళంగా ఆదివారం మూడు లక్షలు నూట పదహారు రూపాయలు ఆలయ నిర్మాణానికి భూరి విరాళం శ్రీ శంభు లింగేశ్వర ఆలయ చైర్మన్ వాసిరెడ్డి బెనర్జీకి వారి కుటుంబ సభ్యులు అందజేశారు. ఆయన ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలుపుతూ వారికి శివ భగవాన్ ఆశీస్సులు వెళ్ళవేళల వుండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాము అని అన్నారు.

## వాహనాలకు పెండింగ్లో ఉన్న చలానాలు తనిఖీ



**నందిగామ, డిసెంబర్ 29, మేజర్ న్యూస్:** పట్టణంలో సీఎం రోడ్లో సీఐ వైవిల్ నాయుడు ఆధ్వర్యంలో ఎస్సై అభిమన్యు పోలీస్ సిబ్బందితో పలు ద్విచక్ర వాహనాలు తనిఖీ నిర్వహించారుద్విచక్ర వాహనాలకు పెండింగ్లో ఉన్న ట్రాఫిక్ చలానాలను తనిఖీ నిర్వహించి చలానాలను కట్టించారు. ట్రాఫిక్ చలానాలు పెండింగ్లో ఉంటే ఈ సేవ ద్వారా గాని దగ్గర్లో ఉన్న పోలీస్ స్టేషన్ లో కానీ సంప్రదించి కట్టవచ్చని తెలిపారు. ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకుంటామని సీఐ వైవి నాయుడు అన్నారు.

## చిరుమామిళ్ల పద్మావతికి ప్రభుత్వ విప్ సౌమ్య నివాళులు



**నందిగామ, డిసెం బర్ 28, మేజర్ న్యూస్:** పట్టణం లోని సీఎం రోడ్డులో ఆదివారం నాడు గ్రామ చిరుమామిళ్ల రాము మాతృమూర్తి పద్మావతి ఆదివారం నాడు మృతి చెందారు. వారి పార్థివదేహాన్ని స్థానిక కూటమి నేతలతో కలిసి సందర్శించి పూలమాలవేసి నివాళులు అర్పించి ఆమె పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి తన ప్రగాఢ సానుభూతిని ఏపీ ప్రభుత్వ విప్ శాసనసభ్యులు తంగిరాల సౌమ్య తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాలో ఉన్న టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పే అండ్ అకౌంట్స్ ఆఫీస్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఎన్నికలు ఏకగ్రీవం

## ఆర్ఎస్ హరినాథ్ బాబు ప్యానల్ ఎన్నిక



**విజయవాడ మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ పే అండ్ అకౌంట్స్ (వర్క్స్ ఎకౌంటు) ఎంప్లాయిస్ అసోసియేషన్, అమరావతి రాష్ట్ర సంఘం ఎన్నికలలో ఆర్ఎస్ హరినాథ్ బాబు, రమణారెడ్డి ప్యానల్ కూడిన 15 మంది రాష్ట్ర కార్య వర్గ సభ్యుల ఎన్నిక ఏకగ్రీవంగా జరిగిందని ఎన్టీఆర్ జిల్లా ఎన్జీవో సంఘ



అధ్యక్షుడు ఎన్నికల అధికారి ఏ విద్యాసాగర్ ప్రకటించారు. స్థానిక గాంధీనగర్ ఎన్జీవో హోమ్ లో జరిగిన ఎన్నికల కార్యక్రమంలో ఎన్నికల అధికారిగా వ్యవహరించిన ఏ విద్యాసాగర్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా పే & అకౌంట్స్ ఉద్యో గులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారని, మొత్తం 15 పోస్టులకు ఎన్నిక జరిగిందని 15 పోస్టులకు గాని ఆర్ఎస్ హరినాథ్ పానాలకు చెందిన 15 మంది సభ్యులు మాత్రమే నామినేషన్ వేసినందున ఎన్నిక ఏకగ్రీవంగా జరిగినట్లు ప్రకటిస్తున్నామని తెలిపారు. ఎన్నికల ప్రకటనకు ముందు రాష్ట్రం నలుమూలల నుంచి వచ్చిన ఉద్యోగులతో రాష్ట్ర జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమమునకు ముఖ్యఅతిథిగా శాసన మండలి సభ్యులు మాజీ ఎన్జీవో సంఘ రాష్ట్ర అధ్యక్షుడు పి అశోక్ బాబు వ్యవహరించారు. ఉద్యోగులకు సంబంధించిన అన్ని సమస్యలపై దృష్టి సారిస్తామని వాటి అన్నిటిని రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి తీసుకు వెళ్తామని అధ్యక్షుడు ఆర్ఎస్ హరినాథ్ ఆధ్వర్యంలో అసోసియేషన్ యొక్క సమస్యలన్నీ ఈ మూడు సంవత్సరాల్లో పరిష్కారం అవుతాయి అన్న ఆశ భావన వ్యక్తం చేశారు. ఎన్నికల కార్యక్రమం తర్వాత ఎన్నిక కాబడిన సభ్యులందరితో ఎన్నికల అధికారి, సహాయ ఎన్నికల అధికారి ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సహాయ ఎన్నికల అధికారిగా ఎన్టీఆర్ జిల్లా ఎన్జిజీవో సంఘ కార్యదర్శి డి సత్యనారాయణ రెడ్డి ఎన్నికల పరిశీలకుడిగా టి గోపాలకృష్ణ వ్యవహరించారు.

# ఫేషియల్ రికగ్నిషన్ విధానం అమలుపై ప్రత్యేక దృష్టి

## రాష్ట్ర పన్నుల చీఫ్ కమిషనర్ బాబు ఏ సూచనల అమలుకు చర్యలు

## పన్నుల శాఖ ఒకటో డివిజన్ జాయింట్ కమిషనర్ సూరపాటి ప్రశాంత్ కుమార్



**విజయవాడ మేజర్ న్యూస్ :** వ్యాపార వాణిజ్య వర్గాలకు అత్యంత పారదర్శకమైన, సరళీకృతమైన రిజిస్ట్రేషన్, పన్ను చెల్లింపు విధానాన్ని అందుబాటులో ఉంచడంతో పాటు వస్తు, సేవల పన్ను (జీఎస్టీ) చెల్లింపులో అక్రమాలకు అడ్డుకట్ట వేయాలనే ఉద్దేశంతో ఏర్పాటు చేసిన జీఎస్టీ సేవా కేంద్రాల ద్వారా మరింత మెరుగైన సేవలు అందించేందుకు అధికారులు, సిబ్బంది కృషిచేయాలన్న రాష్ట్ర పన్నుల చీఫ్ కమిషనర్ బాబు ఏ ఆదేశాల అమలుపై ప్రత్యేక దృష్టిపెట్టినట్లు రాష్ట్ర పన్నుల శాఖ ఒకటో డివిజన్ జాయింట్ కమిషనర్ సూరపాటి ప్రశాంత్ కుమార్ ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. విజయవాడ-1 డివిజన్‌లో ఉన్న జీఎస్టీ సేవా కేంద్రాన్ని రాష్ట్ర పన్నుల చీఫ్ కమిషనర్ బాబు ఇటీవల సందర్శించారని.. వచ్చే నెల నుంచి అమలు చేయనున్న రిజిస్ట్రేషన్ల ఫేషియల్ రికగ్నిషన్ విధానంపై దిశానిర్దేశం చేసినట్లు తెలిపారు. జీఎస్టీ సేవా కేంద్రాన్ని సందర్శించే పన్ను చెల్లింపుదారులకు ఎలాంటి అసౌకర్యం కలగకూడదని, కొత్త విధానాన్ని సజావుగా, ఎలాంటి అవాంతరాలు లేకుండా అమలు చేయాలని సూచించినట్లు వివరించారు. వ్యాపార నిర్వహణలో పన్ను చెల్లింపు అనేది భాగమని.. అయితే కొందరు నకిలీ ఆధార్ కార్డు, గుర్తింపు పత్రాల సహాయంతో జీఎస్టీ రిజిస్ట్రేషన్ చేయించుకొని కొంతకాలం పన్ను చెల్లించి ఆ తర్వాత ఎగవేతకు పాల్పడుతున్నట్లు తనిఖీల్లో వెల్లడైందని.. అదేవిధంగా ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ (ఐటీసీ) ఎగవేతకూ పాల్పడుతున్నారని వీటికి అడ్డుకట్ట వేయడంతో పాటు వ్యాపారులు, వినియోగదారులకు మేలు చేకూరేలా అత్యంత సరళమైన, పకడ్బందీ విధానాన్ని అమలుచేసేందుకు జీఎస్టీ సేవా కేంద్రాల సేవలను ఎప్పటికప్పుడు ఆధునికీకరిస్తున్నట్లు వివరించారు. ఫేషియల్ రికగ్నిషన్ విధానం అమలుతో అవకతవకలకు అడ్డుకట్ట వేయొచ్చని పేర్కొన్నారు.

# సహాయ ఫౌండేషన్ పేదవాడి ఫౌండేషన్




## సహాయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జిల్లాస్థాయి సంక్రాంతి సంబరాలు - 2025 ను విజయవంతం చేయండి

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** ఈ నెల 11,12,తేదీలలో పెడన దేవాంగ కళ్యాణ మండపం,13 తేదీలో పెడన మార్కెట్ యార్డ్‌లో సహాయ ఫౌండేషన్ అధ్వర్యంలో ప్రముఖ ప్రజాసేవకులు గాజుల సాంబయ్య నాయుడు సహకారంతో నిర్వహించనున్న సహాయ సంక్రాంతి సంబరాలు 2025ను పోస్టర్‌ను సహాయ బృందం విడుదల చేసింది కృష్ణాజిల్లా వ్యాప్తంగా డాన్స్, పాటలు, ముగ్గులు, మెహందీ, గాలిపటాలు, ఫాన్సీ డ్రెస్ పోటీలు నిర్వహిస్తున్నట్టు సహాయ ఫౌండేషన్ లీగల్ సెల్ చైర్మన్ లంకిశెట్టి బాలాజీ తెలిపారు. జనవరి 10 తారీఖు లోపు పోటీలో పాల్గొనే వారు తమ పేర్లను పాంప్లేట్ లపై ఉన్న ఫోన్ నంబర్‌లకు ఫోన్ చేసి నమోదు చేసుకోవాలని సహాయ ఫౌండేషన్ విద్యావిభాగం చైర్మన్ మట్టా రాధాకృష్ణ మూర్తి తెలిపారు ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు మొహమ్మద్ ఉస్మాన్ బాషా,రౌతుల ప్రసాద్, మహిళ విభాగం కార్యదర్శి అల్లాడ శ్యామల,చిట్టి కుమారి,బడుగు ఉమ, అంకాల రామకృష్ణ, తుమ్మల వర ప్రసాద్, ఖాజా, తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యంగా - హానిరహితంగా వేడుకలు ఉండాలి

## పెనుగంచిప్రోలు ఎస్ఐ అర్జున్



**పెనుగంచిప్రోలు, మేజర్ న్యూస్ :** నూతన సంవత్సరం సందర్భంగా పెనుగంచిప్రోలు మండల ప్రజలకు, పోలీస్ అధికారులు హెచ్చిరిక జారీ చేశారు. ఎన్టీఆర్ జిల్లా పోలీసు కమిషనర్ ఎస్. వి రాజశేఖర్ బాబు 2025 వ నూతన సంవత్సర శుభాకాంక్షలు, ఈ నూతన సంవత్సరాన్ని స్వాగతిస్తూ డిసెంబర్ 31వ తేది రాత్రి నిర్వహించుకొనే వేడుకలకు ప్రజల భద్రతను దృష్టిలో వుంచుకొని ఆంక్షలు తప్పని సరిచేయటమైనది. కావున ప్రజలు ఈ విషయాన్నీ గుర్తించి పోలీసులకు సహకరిస్తూ, పోలీసు కఠిన చర్యలు నుంచి దూరంగా వుండాలని విజయవాడ నగర పోలీస్ కమీషనర్ ఆదేశాల మేర పెనుగంచిప్రోలు ఎస్ ఐ. అర్జున్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మండల ప్రజలకు సూచనలు, అర్ధరాత్రి రోడ్డుమీద వేడుకలకు అనుమతులు లేదు. రాత్రి 11 గంటల తరువాత వాహనములు నడుపు వ్యక్తి అతి వేఘంగా, అజాగ్రత్తగా వాహనము నడప రాదు. ట్రిపుల్ రైడింగ్ చేసి వాహనము నడుప రాదు. మద్యం సేవించి వాహనములు నడుప రాదు. ప్రధాన రహదారులు అయిన పెనుగంచిప్రోలు జగ్గయ్యపేట రోడ్డు, మండల పరిధి లో హై వే రోడ్డు, గ్రామాల్లో సి సి రోడ్ల పై పూర్తిగా ట్రాఫిక్ ఆంక్షలు విధించబడును.అనిగండ్ల పాడు రెడ్డు లో అనుమతించ బడదు. గుంపులు గుంపులుగా చేరి నడి రోడ్డు పై కేకులు కోసి అల్లర్లు చేయరాదు. డిసెంబర్ 31వ తేది రాత్రివేళ కేకలు వేస్తూ వాహనములపై తిరుగ రాదు. హద్దుమీరి ప్రవర్తిస్తే చర్యలు తప్పవు.డిసెంబర్ 31వ తేది రాత్రివేళ మండలం లో గస్తీ ముమ్మరంగా వుంటుంది.

**ప్రత్యేక హెచ్చరిక..** మద్యం సేవించి అల్లర్లకు పాల్పడితే పరిణామాలు తీవ్రంగా ఉంటాయి.మద్యం సేవించి వాహనములు నడిపిన వారిపై చర్యలు తీసుకోన బడును. ద్విచక్ర వాహనాలకు సైలంసర్ తీసివేసి అధిక శబ్దాలతో హోరెత్తించడం, అతి వేఘం తో రోడ్ల పై తిరగటం, వాహనములు నడుపుతూ విన్యాసాలు ప్రదర్శించడం, బాణాసంచా పేల్చడం వంటి వాటివలన ప్రశాంతతకు భంగం కలిగి వృద్దులకు, చిన్న పిల్లలకు, రోగులకు ఇబ్బంది కలుగుతుంది. కావున ఇలాంటి వాటికీ పాల్పడితే తగిన చర్యలు తీసుకోన బడును. పై సూచనలను పాటించి నూతన సంవత్సర వేడుకలు ఆహ్లాదకర వాతావరణంలో జాగ్రత్తగా రోడ్డు ప్రమాదములకు లోనుకాకుండా జరుపుకోవాలని ఎస్ ఐ, అర్జున్ విజ్ఞప్తి చేశారు.

# శివాలయంలో 4 వేల మందికి అన్న సంతర్పణ



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** ప్రాచీన శివాలయంగా పేరొందిన శ్రీ రాజరాజేశ్వరి సహిత రాజశేఖర్ స్వామి వారి దేవస్థానంలో ఆదివారం మాస శివ రాత్రి పురస్కరించుకొని భారీ అన్నసంతర్పణ జరిగింది. అన్నదాన కమిటీ ఆధ్వర్యంలో జరిగిన ఈ అనసంతర్పణ కార్యక్రమంలో సుమారు 4వేల మంది భక్తులకు అన్న ప్రసాదాలను అందజేశారు. ఆలయ అర్చకులు సాయి పవన్ స్వామివార్లకు ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి స్వామివారిని విశేషంగా అలంకరించారు. భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి స్వామివార్లును దర్శించుకుని లలిత సహస్రనామం, లింగాష్టకం పారాయణం సామూహికంగా పారాయణం చేశారు. అనంతరం స్వామివారి తీర్థ అన్న ప్రసాదాలను స్వీకరించారు. భక్తులకు కావాల్సిన ఏర్పాటును ఆలయ కార్య నిర్వహణ అధికారి యార్లగడ్డ శ్రీనివాసరావు, అన్నదాన కమిటీ సభ్యులు స్వయంగా పర్యవేక్షించారు.

18 వసంతాల 'సూర్య' మహాయజ్ఞంలో 'సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ ప్రస్థానంలో సూర్యాక్షరంతో మమేకమైన 'సూర్య' కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు. మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పేరుపేరున కృతజ్ఞతాభివందనాలు.

ఇట్లు **ఎన్.వెంకట్,** ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో

ఫోన్ : 9642 980 999